తెలుగులో
వెలువడుతున్న
ఏకైక హాస్య
మాస పత్రిక

# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక


డిశంబర్-2021

వెల: రూ.20



శ్రీ గుదిబండి వెంకటరెడ్డి
నిర్వహించిన
కార్టూన్ పోటీ
ఫలితాలు

బాపు రమణ
పురస్కారం-2021





బాపురమణ అకాడమీ

గౌరవాధ్యక్షులు
'కళారత్న' బ్నిం

ప్రధాన కార్యదర్శి
'కళామిత్ర' వేగిరాజు సుబ్బరాజు

# బాపురమణల అవార్డు ప్రదానోత్సవం 2021

**డిశంబర్ 15 బుధవారం- సాయంత్రం 6గంటలకి**

**తెలుగు యూనివర్శిటీ-నాంపల్లి, హైదరాబాద్**

అక్షరాలా బాపు శిష్యుడు-క్రోక్విల్ సంధించిన కార్టూనిష్టుడు

## శ్రీశంకు గారికి- 'బాపు' పురస్కారం

నాటక, సినిమా రంగాలకి హాస్య రంగవల్లులు అద్దిన-

## శ్రీశంకరమంచి పార్థసారథి గారికి- 'రమణ' పురస్కారం

అందిస్తున్నాం!

ప్రముఖుల సమక్షంలో జరిగే ఈ వేడుకకి

## అందరూ ఆహ్వానితులే



Regd Off: Plot No - 51/2P, Road No-2, Tulasi Nagar, Opp. JNTU, HMT Hills Road, Kukatpally, Hyderabad-72
Ph: 9490608899, 9848208899. Email: aatreyapuram@gmail.com

స్వచ్ఛమైన చిరునవ్వుకి... అచ్చమైన చిరునామా...

# హాస్యానందం

సంపూర్ణహాస్య మాస పత్రిక

**Publisher& Editor-**
**Ramu.P**

*Full Pillar* :Bnim

*Cartoon Feature Editor*:Bachi

**డిశంబర్-2021**

**19వ సంవత్సరం ✦ 210 వ సంచిక**

**ముఖచిత్రం: సాయిపల్లవి**
**కార్టూన్: సరసి**

*D.J.P:* P. Ramalakshmi, 9440304993

*Digital Media Director:* Surya

Surya toonS .com

**సంవత్సర చందా-రూ.300/-**(పోస్టల్ చార్జీలతో)

**2 సంవత్సరాల చందా-రూ.500/-**(పోస్టల్ చార్జీలతో)

**జీవిత చందా- రూ.5000/-లు**



Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**



**Hyderabad & Secunderabad Distributors:**
M.Panduranga, **Risingsun News Agency**
Abids, Hyderabad. Cell. 9666680857.



**గమనిక:**
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.



*Well Wishers:*
Dr.K.V.Ramanachary, *(I.A.S.Retd)*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana


## హాయ్...సానందంగా...

**హాస్యానందం అభిమానులకు... ఆప్తులకు... హాస్యప్రియులకు హాస్యాభివందనాలు.**

If you love somebody show it!...
మార్కెట్లో దొరికే ఒక పోస్టర్ మీద కొటేషన్ ఇది.
మన భావాల్ని ఎదుటివాళ్ళతో పంచుకుంటే ప్రేమానుబంధాలు గట్టిపడతాయనేది వాస్తవం.
మనలో చాలామంది మనసులో భావాల్ని వ్యక్తీకరించడానికి ఇష్టపడరు. కనీసం మంచి జోక్ చదవినా, ఒక కామెడీ సీన్ చూసినా నవ్వడానికి కూడా మొహమాటం పడుతుంటారు.
అలాంటి పద్ధతి మార్చుకోవటానికి అవకాశం ఉన్నా ఆ ప్రయత్నాలు చేయరు...ఫలితం ఆత్మీయులు అని చెప్పుకునేందుకు కొద్దిమంది మాత్రమే మిగులుతారు.
మనసు విప్పి మాట్లాడటం, భావ వ్యక్తీకరణ చేయడం వలన అందరికీ దగ్గరవాళ్ళమవుతాము.
కోపమయినా, సంతోషమయినా మన ఆప్తులతో పంచుకుంటే ఇద్దరి మధ్య ఉండే గ్యాప్ చెరిగిపోతుంది.
ఒక పని నచ్చిందని చెప్పడం ఆనందాన్నిస్తే...నచ్చలేదని చెప్తే ఎదుటివాళ్ళు దాన్ని సరిదిద్దుకుంటారు(ఇష్టమయితే).
ఎలాంటి భేషజాలు లేకుండా చేసే భావ ప్రకటన మనల్ని కచ్చితంగా అందరివాడుగా మనవాళ్ళ ముందు నిల్చోపెడుతుంది.
అందరూ ఆనందంగా...
ఆరోగ్యంగా ఉండాలని
కోరుకుంటూ...

Ramu.P



నవ్వుకు కారణం ఆనందం!

Smile in Every Page...Satisfaction in Every Smile

# ఎక్కడెక్కడ ఏమేమున్నాయి?...


## కథలు...

| | | |
|---|---|---|
| అతనే హీరో | గంగాధర్ వడ్లమన్నాటి | -14 |
| గొడవ....గొడవ.... | డా॥ డి.ఎన్.వి.రామశర్మ | -18 |
| వరవీణా మృదుపాణి | కోటమర్తి రాధా హిమబిందు | -20 |
| హత్య పోకడ | బి.వి.డి. ప్రసాదరావు | -28 |
| టైమ్ పాస్ | బలభద్రపాత్రుని ఉదయ శంకర్ | -34 |
| నాకు లాటరీ వచ్చింది! | డా॥బెల్లంకొండనాగేశ్వరరావు | -46 |

## శీర్షికలు

| | | |
|---|---|---|
| ప్రోత్సాహక బహుమతులు | | -6 |
| 'పన్'చదార చిలుకలు | శంకరనారాయణ | -9 |
| నవ్వించే రాగాలు | ఎన్.పి.ఎస్.రావు, విట్టుబాబు | -10 |
| వెర్రిమాలోకం | పి.ప్రియాంక | -17 |
| ఫన్‌పంచ్ | గుండు సుదర్శన్ | -26 |
| తర్కారావు కథలు | గంగాధర్ వడ్లమన్నాటి | -31 |
| మాటల్లేవ్... | | -32 |
| నెలనెలా నవ్వుల వెన్నెల | | -44 |
| ఆర్టూన్లు | | -49 |

## సీరియల్స్


| | | |
|---|---|---|
| ఇందు చందు-నవ్వులవిందు | కండ్లకుంట శరత్‌చంద్ర | -40 |

## ప్రత్యేకం

| | | |
|---|---|---|
| ప్రయత్నఫలితం | ఉత్తమ్ | -11 |
| శ్రీగుదిబండి వెంకటరెడ్డి కార్టూన్ పోటీ ఫలితాలు | | -12 |


## గీతలో సామెత

Dr. Putheti




## ఈ సంచికలో కార్టూనిస్ట్‌లు

| | |
|---|---|
| ✦ జయదేవ్ | ✦ పెండేల |
| ✦ సరసి | ✦ మోహన్ కుమార్ |
| ✦ ఏవీఎమ్ | ✦ ప్రసిద్ధ |
| ✦ గోపాలకృష్ణ | ✦ నాథ్ |
| ✦ డా॥ పూతేటి | ✦ స్వాతికృష్ణ |
| ✦ వడ్డేపల్లి వెంకటేష్ | ✦ చక్రవర్తి |
| ✦ ప్రేమ్ | ✦ టి.భాస్కర్ |
| ✦ కృష్ణ | ✦ బుస్సామార్టిన్ |
| ✦ భగవాన్ | ✦ టి.ఆర్.బాబు |
| ✦ శర్మ | ✦ ఉలి |
| ✦ శేషగిరి | ✦ పి.పి.నాయుడు |
| ✦ డి.శంకర్ | ✦ వందన శ్రీనివాస్ |
| ✦ సాయికృష్ణ | ✦ రంగాచారి |
| ✦ ఎమ్.ఎ.రవూఫ్ | ✦ రవిశర్మ |
| ✦ గాంధీ | ✦ శరత్‌బాబు |
| ✦ నాగిశెట్టి | ✦ ప్రసాద్ కాజ |
| ✦ అరుణ్ | ✦ శేఖర్ |
| ✦ కాశ్యప్ | ✦ సుందరం |
| ✦ శ్రీకర్ | ✦ క్రిప్ |
| ✦ సీతారామ్ | ✦ నాగ్రాజ్ |
| ✦ సునీల్ | ✦ కళాధర్ |
| ✦ తోపల్లి ఆనంద్ | ✦ రాజ్‌శేఖర్ |
| ✦ జాకీర్ | ✦ సత్య |
| ✦ యువరాజ్ | ✦ దొరశ్రీ |
| ✦ వర్మ | ✦ సురేంద్ర |

## ఫన్ కార్నర్
కండ్లకుంట శరత్‌చంద్ర

**కథలకు బొమ్మలు:** మురళీధర్,కృష్ణ, వెంకట్


### కార్టూన్ శీర్షికలు

| | | |
|---|---|---|
| గీతలో సామెత | -డా॥పూతేటి | -4 |
| అబ్బాయి పెళ్ళి | -జయదేవ్ | -16 |
| నవ్వే ఆనందం | -గోపాలకృష్ణ | -22 |
| ఆన్‌లైన్ జిందగీ | -వడ్డేపల్లి వెంకటేష్ | -22 |
| లోకం తీరు | -కృష్ణ | -30 |
| మోకన్న | -ప్రేమ్ | -40 |

హాస్యానందం సౌజన్యంతో

ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ హరగోపాల్ గారు వారి తండ్రి శ్రీ కమ్మదనం జగదీశ్వరాచారి గారి జ్ఞాపకార్థం ఈ కార్టూన్ పోటీ నిర్వహిస్తున్నారు.



# శ్రీ కమ్మదనం జగదీశ్వరాచారి స్మారక కార్టూన్ పోటీ

| |
|---|
| మొదటి బహుమతి -రూ.5,000/-లు + ప్రశంసాపత్రం |
| రెండవ బహుమతి -రూ.3,000/-లు + ప్రశంసాపత్రం |
| మూడవ బహుమతి-రూ.2,000/-లు + ప్రశంసాపత్రం |
| 10 ప్రత్యేక బహుమతులు-రూ.500/-లు + ప్రశంసాపత్రం |

- నవ్వించే కార్టూన్లకే ప్రాధాన్యం.
- సామాజిక స్పృహ ఉంటే మరీ మంచిది.
- ఒకరు 3 కార్టూన్లు పంపవచ్చును.
- బహుమతి పొందిన కార్టూన్లు మార్చి 2022 హాస్యానందంలో ప్రచురించబడుతుంది.

కార్టూన్లు చేరవలసిన ఆఖరు తేదీ : 15-02-2022

కార్టూన్లు ఈ మెయిల్‌కి పంపవలెను-hasyanandampoteelu@gmail.com

బహుమతి ప్రదానం మే,20, తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం సభలో జరుగుతుంది.


ఆర్ట్ బార్

Art Bar

Art is where...work meets love

Creative Art works
Logo Design
Visiting Cards - Pamphlets
Design & Printing
School Art Works
Wall Writing
Fabric Painting

N. Rajasekhar Reddy
Artist - Illustrater
Cartoonist - Caricaturist
Designer - Drawing & Painting
Instructor
9985340003


Art Clasess

EVERY Mon & wednesday 6pm to 7pm


EVERY Sunday 10am to 12am

Patelkunta(Huda) Park Gate Opp. Road, Vijaya Nagar Colony, Kukatpally, Hyderabad-72, TELANGANA

## ఈ నెల ప్రోత్సాహక బహుమతులు



మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో **కార్టూన్ ఇష్టులు శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు** ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి **ఒక మంచి కార్టూన్‌కి రూ.1000/-లు** బహుమతిగా ఇస్తున్నారు.






మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో **ప్రముఖ కార్టూనిస్టులు శ్రీ ఏవీఎమ్ గారు** ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి **ఒక మంచి కార్టూన్‌కి రూ.1000/-లు** బహుమతిగా ఇస్తున్నారు.







ట్టూన్ని ప్రాణంగా ప్రేమించిన **శ్రీమతి వాగ్దేవి జ్ఞాపకార్థం**
ట్టూన్ కళని ఆరాధిస్తున్న కార్టూనిస్ట్‌లకు **వాగ్దేవి పురస్కారం-**
నెలా ఒక కార్టూనిస్ట్‌కి **1000 రూపాయలు& ప్రశంసాపత్రం**
**శ్రీ వాగ్దేవి విశ్వేశ్వరరావు గారు** అందజేస్తున్నారు.



ఈ నెల పురస్కార గ్రహీత **-భగవాన్**





కార్టూనిస్ట్ **శ్రీ జె.ఎస్.ఆర్.**
**(జె.శ్రీరామచంద్రమూర్తి గారు)**
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలని హాస్యానందంకు వచ్చిన కార్టూన్లోంచి ఒక మంచి కార్టూన్‌కి
**ప్రతినెలా 500 రూపాయలు బహుమతిగా ఇస్తున్నారు.**







కార్టూనిస్టులపై ప్రేమతో, వాత్సల్యంతో
**శ్రీకుప్పచ్చి సుందరేశయ్య,**
**శ్రీమతి సత్యవతి (కోవూరు) వార్లు**
కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో హాస్యానందంకు వచ్చిన కార్టూన్లోంచి ఒక మంచి కార్టూన్‌కి
**ప్రతినెలా 500 రూపాయలు**
**బహుమతిగా ఇస్తున్నారు.**



కార్టూన్ కళతో మనల్ని నవ్విస్తున్న కార్టూనిస్టులకు కృతజ్ఞతా పూర్వకంగా
**శ్రీ కావూరి శ్రీనివాస్, సూరత్** గారు
వారి తండ్రిగారు
**శ్రీ కావూరి లక్ష్మీకాంతం గారి స్మారకంగా**
హాస్యానందంకు వచ్చిన కార్టూన్లోంచి ఒక మంచి కార్టూన్‌కి
**ప్రతినెలా 500 రూపాయలు**
**బహుమతిగా ఇస్తున్నారు.**





## రీసౌండ్

✦ **బి.యం.పి.సింగ్, విజయవాడ**

ప్రతి నెలా తెలుగు నేల(ల) నాలుగు చెరుగులా చల్లని నవ్వుల జల్లులు చల్లుతున్న తెలుగు హాస్య మాస పత్రికగా కేవలం హాస్యాన్ని అందించే ఏకైక పత్రికగానే కాక దీని ఎడిటర్ రాముగారు సామాజిక స్పృహతో సామాజిక బాధ్యతతో రాసే... నిత్య 'సత్యాల' ఎ 'డిటో రియల్' హాస్యానందం సంతించుకున్న మరో ప్రత్యేకత.



✦ **ఎస్.అరుణకుమారి, ఖమ్మం**

**న**వంబర్ హాస్యానందం దీపావళి నవ్వులు బావున్నాయి. మధ్య పేజీలో ప్రచురించిన నాగ్రాజ్‌గారి కార్టూన్లు బావున్నాయి. కథలు చక్కటి హాస్యం కురిపించాయి. గుండుగారి సమాధానాలు సూపర్. ఆ పేజీల్లో సంగ్రామ్ వేస్తున్న బొమ్మలు బావుంటున్నాయి. స్వచ్ఛమైన నవ్వులు అందించే మా హాస్యానందంకు జేజేలు.



**లా**ఫింగ్ క్లబ్‌కి వెళ్లి ప్రత్యేకంగా ఒక గంట కేటాయించుకుని పార్కుల్లో గట్టిగట్టిగా నవ్వుతూ ఆర్టిఫీషియల్ బతుకు గడుపుతున్న ఈ రోజుల్లో... కితకితలు పెట్టినా నవ్వులు రాక కష్టాలు పడుతున్న ఈ యుగంలో హాస్యానందం అనే ఒక పుస్తకాన్ని తీసుకొచ్చిన రాముగారికి, హాస్యరసం మీద ఒట్టు సార్... మీ పాద పద్మాలకి ప్రణామాలు. సీరియస్‌గా చూడాల్సిన అసెంబ్లీ సమావేశాలని చూసి నవ్వుకుంటున్నాం... ఉత్తమ కామెడీ చిత్రం అనే హెడ్డింగ్ చూసి ఆ సినిమాకి వెళ్లి నిజంగా కామెడీ ఎక్కడ వుందా అని వెతుక్కుంటున్నాం. ఇలాంటి రోజుల్లో హాస్యానందం పుస్తకంలో ప్రతి అక్షరం నవ్విస్తోంది. ప్రతి లైను నవ్విస్తోంది. మా అందరికీ ఆరోగ్యాన్ని పంచుతున్నారు హాస్యానందం మాసపత్రిక ద్వారా. గత సంచికలో గుండు సుదర్శన్‌గారికి కొన్ని చిలిపి ప్రశ్నలు రాయాలనిపించి రాసాను. దానికి గుండు సుదర్శన్‌గారు సమయస్ఫూర్తితో, హాస్యం రంగరించి అందించిన సమాధానాలు అద్భుతం! హాస్యానందం ఇలాగే ఇక ముందుకూడా నవ్వించాలని, గిన్నీస్ బుక్కులు, లిమ్కా బుక్కులు అంటారు కదా అలా హాస్య బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో హాస్యానందం చేరాలని, ఒక హాస్యాభిమానిగా, హాస్యానందం అభిమానిగా, హాస్య రచయితగా కోరుకుంటున్నాను.

**–డైమండ్ రత్నబాబు**

'సన్ ఆఫ్ ఇండియా' మూవీ డైరెక్టర్ .


## గుళ్ళపల్లి అరుణకుమారి స్మారక కార్టూన్ పోటీ-2022



హాస్యానందం సౌజన్యంతో...

ప్రముఖ కార్టూనిస్ట్ **శ్రీ దాస్ గారి** శ్రీమతి **గుళ్ళపల్లి అరుణ కుమారిగారి స్మారకార్థం** వారి కుమార్తెలు శ్రీమతి స్పందన, శ్రీమతి సునీలలు ఈ కార్టూన్ పోటీ నిర్వహిస్తున్నారు.

| | |
|---|---|
| మొదటి బహుమతి | -రూ.3,500/- |
| రెండవ బహుమతి | -రూ.2,500/- |
| మూడవ బహుమతి | -రూ.1,500/- |
| 5 ప్రత్యేక బహుమతులు | -రూ.500/- |

కార్టూన్లు ఈ మెయిల్‌కి పంపవలెను
**sreedhar.annam@yahoo.in**

ఏమైనా సందేహాలుంటే ఈ కింది నెంబర్లకు ఫోన్ చేయండి
బాచి-9848992433
పద్మదాస్-8985226622

బహుమతి ప్రదానోత్సవ సభ జనవరి26న విజయవాడలో నిర్వహించబడుతుంది. వేదిక వివరాలు జనవరి హాస్యానందంలో ప్రకటిస్తాం!

**కార్టూన్లు చేరవలసిన ఆఖరు తేదీ : 20-12-2021**



# 'పన్'చదార చిలుకలు

'హాస్యబ్రహ్మ' డా॥ శంకరనారాయణ


Cartoons: Ramseshu



భర్తతో పోట్లాడడం
సత్యభామ 'వార్'సత్వం!



మగాడి దృష్టిలో...
ప్రేయసి అపురూపం
భార్య 'అప్పు'రూపం



'వెడ్'నెస్‌డే పెళ్ళికి సుముహూర్తం.



నదికీ అవసరం 'ఒడ్డూ' పొడుగూ!




దొంగ కూడా తాను
'స్టీల్' మ్యాన్‌నేననుకుంటాడు!



వామపక్ష నాయకులు
'బందో'పాధ్యాయులు



ఆడువారిదే
'వండీ' మ్యాచ్!



వెయింగు మిషను అంటుంది–
'వెయిట్ అండ్ సీ' అని!



పేదవాళ్ళు పెరగడం
'దీన దీన ప్రవర్ధమానం



సవరం క్షవరం ఇచ్చే వరం!

# నవ్వించే రాగాలు

**శంకరాభరణం చిత్రంలోని రాగం తానం పల్లవి పాటకి పేరడీ**

**-ఎన్.పి.ఎస్.రావు, న్యూజిలాండ్**

పల్లవి: అన్నం కూరా పచ్చడీ ..
నా పొట్టలోనే కదలాడి కలహించు చున్నవి..
అన్నం కూరా పచ్చడీ ..
నా పొట్టలోనే కదలాడి కలహించు చున్నవి..
అన్నం కూరా పచ్చడీ ..
ఆకలెక్కువై తిండి మక్కువై.
ఆకలెక్కువై తిండి మక్కువై.
ఆశ పోతునై తినేయగా...

చరణం: మృష్టాన్నమును చూచి నోరెంతో వూరంగ..
తృష్ణ తీరా మెక్కి త్రేవంచు తేన్చంగ..
మృష్టాన్నమును చూచి నోరెంతో వూరంగ..
తృష్ణ తీరా మెక్కి త్రేవంచు తేన్చంగ..
అస్సు బుస్సంటూనే..ఆబగా మారడిగి..
అస్సు బుస్సంటూనే..ఆబగా మారడిగి..
విస్తరంతా నింపి..విజయ గర్వము నొంది..
విస్తరంతా నింపి..విజయ గర్వము నొంది.
ఓరి దేవుడా ఇంక వేగ వేగమ్ముగా..
ఓరి దేవుడా ఇంక వేగ వేగమ్ముగా..
ఆవడ బూరెలు మింగగా.. అమ్మో ఓర్నాయనో ..
**॥అన్నం కూరా పచ్చడీ...॥**

చరణం: పిండి వంటలే లే మిక్కిలి ఎక్కువ కాగా..
సాంబార్లో ములక్కాడ, నీరుల్లి తేలీ..
పిండి వంటలే లే మిక్కిలి ఎక్కువ కాగా..
సాంబార్లో ములక్కాడ, నీరుల్లి తేలీ..
నాలుకకు ప్రియమార మధురసమై తోచి,
నాలుకకు ప్రియమార మధురసమై తోచి,
సిగ్గును విడనాడి బక్కెట్టుతో గ్రోలి
సిగ్గును విడనాడి బక్కెట్టుతో గ్రోలి
గారెలు రవ్వలడ్లు గంపలతో మెక్కి..
గారెలు రవ్వలడ్లు గంపలతో మెక్కి..
హైరాన పడగా ఆయాస మందగా
హైరాన పడగా ఆయాస మందగా
నా పొట్ట గడ బిడ సేయగా.. అమ్మా ఓర్నాయన..
**॥అన్నం కూరా పచ్చడీ...॥**



# టీ శతకం

**-విట్టుబాబు**

శ్రీకారంబుగ నీకత
నీ కందముగాను వ్రాసి నీ విభవమ్మున్
లోకులు మెచ్చగ శతకము
గా కందములందు వ్రాయ గడఁగితి నే 'టీ' 1

అష్టాదశ వర్ణనలం
దిష్టముగా నీదు ఘనత నే వ్రాయటకుం
గష్టము లేకుండఁ గనుమ
మృష్టాన్నముఁ బోలు శతకమే యిచ్చెద 'టీ' 2

వందగునో లేదో యీ
ఛందములో పద్యములను చాటగలనో
యందముగా నీదు ఘనత
విందుగనిడి నిన్ను, జనుల వెంటబడిన 'టీ' 3

వందగు భావన లిచ్చిన
యందముగా పలుకులమ్మ నందించెద నే
నెందరి కరముల కను వీ
న్విందగు పద్యాల మాలఁ బెట్టెదనో 'టీ' 4

నిను బ్రహ్మయె సృష్టించెనొ
నిను విశ్వామిత్ర ఋషియె నిలిపెనొ ధరలో
కనుగొంటిమి భాగ్యవశత
వనరాజ్ఞీ! కారుణికవు! ప్రణతులివే 'టీ' 5

చీనాలోఁ బుట్టితివట
చీనాంబరధారులంత చేకొనవలెనో!
యీనాటికిఁ జీనా, జా
పాను, కొరియ యుత్సవముల ప్రత్యేకమె 'టీ' 6

తేనీరా! నీకత విను
చైనా నొక చక్రవర్తి జనహితమునకై
తానే కనుగొనె వింతగ!
నా నాయకుడే 'షినుంగు' నద్భుతమే 'టీ' 7

వందల వత్సరములుగా
బందీ చీనాను నిన్నుఁ బట్టెడి విధమున్
బొందిన రాబర్ట్ ఫర్చ్యూన్
విందుగ కనిబెట్టి తెచ్చె వేగువలెన్ 'టీ' 8

# ప్రయత్న ఫలితం


నీ జీవనోపాధికి ఏవన్నా నేర్చుకోవాలి అన్నావుగా... ఈ మట్టి తీసుకుని ఇలా రోజంతా కుండలు చెయ్యి... రాత్రికి అవన్నీ విరగ్గొట్టేసి మర్నాడు మళ్ళీ చెయ్యి!
కుండలు చేసే పనిముట్లతో పాటు మట్టి కూడా ఇచ్చి కుండలు ఎలా చేయాలో వివరించాడు గురువు
అలా రోజూ కుండలు చేసి, రాత్రికి పగలకొట్టేసి... మళ్ళీ కొత్తగా చేస్తూ... కుండలు చేయడంలో మంచి ప్రావీణ్యం సంపాదించాడు.
ఈ కుండ చాలా బాగా వచ్చింది... దీన్ని విరగ్గొట్ట బుద్ధి కావట్లేదు... ఏం చేయాలో గురువుగార్నే అడుగుతా!
చూసావా!... నేర్చుకుంటే నీ పనితనానికి ఫస్ట్‌ప్రైజ్ వచ్చింది... ఇలా కుండలు తయారు చేస్తూ హాయిగా బ్రతుకు!... ఇదే నీ జీవనాధారం!
1
ప్రైజు

## హాస్యానందం సౌజన్యంతో

# శ్రీ గుదిబండి వెంకట రెడ్డి నిర్వహించిన కార్టూన్ పోటీ ఫలితాలు



డాక్టర్ కె.వి.రమణాచారి గారి స్ఫూర్తితో జి.వి.ఆర్.కల్చరల్ ఫౌండేషన్ ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించింది.

ప్రతియేట 'ఆప్తమిత్ర' పథకం కింద అర్హులైన పేద విద్యార్థులకు పారితోషికాలు ఇస్తున్నాం.

అలాగే టీవీ నటీనటులకు, యాంకర్లుకు ప్రతి సంవత్సరం ప్రోత్సాహక అవార్డులు అందజేస్తున్నాం.

గతేడాది హాస్యానందం సౌజన్యంతో ఈ కార్టూన్ పోటీలు ప్రారంభించాము. మంచి స్పందన లభించింది.

5000 రూపాయలతో ప్రారంభించిన ఈ పోటీ ఈ యేడాది రెట్టింపు నగదు బహుమతితో నిర్వహించాము. మంచి స్పందన వచ్చింది.

సుమారు 180 దాక కార్టూన్లు పోటీకి వచ్చాయి. ఇదే స్ఫూర్తితో ప్రతి సంవత్సరం కార్టూను పోటీలు నిర్వహిస్తాం!


ఈ పోటీలో పాల్గొన్న కార్టూనిస్టులకు అభినందనలు, బహుమతులు పొందిన వారికి శుభాకాంక్షలు.

న్యాయనిర్ణేతగా వ్యవహరించిన శ్రీ బ్నిం గారికి కృతజ్ఞతలు.


**-గుదిబండి వెంకటరెడ్డి, చైర్మన్**
**జీవీఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్**

న్యాయ నిర్ణేత- శ్రీ బ్నిం

**మొదటి బహుమతి రూ.3,000/-లు గెలుపొందిన కార్టూన్**



**రెండవ బహుమతి రూ.2,000/-లు గెలుపొందిన కార్టూన్**






**కార్టూన్ పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానోత్సవ సభ**


**09-01-2022, ఆదివారం**


ఉదయం10గంటలకు
శ్రీ కె.వి.రమణాచారిగారి
క్యాంపుకార్యాలయం, ఎ.సి.గార్డ్స్,
ఇన్‌కం టాక్స్ టవర్ దగ్గర,
మసాబ్‌టాంక్, హైదరాబాద్‌లో
జరుగును


**5 ప్రత్యేక బహుమతులు పొందిన కార్టూన్లు. ఒకో కార్టూన్‌కి రూ.1,000/-లు నగదు బహుమతి**









శ్రీ గుదిబండి వెంకటరెడ్డిగారు మన కార్టూనిస్టులను ప్రోత్సాహించేందుకు నిర్వహించిన ఈ కార్టూన్ పోటీకి అనూహ్య స్పందన లభించింది.
ఈ కార్టూన్ పోటీలో పాల్గొన్న కార్టూనిస్ట్‌లకు అభినందనలు, బహుమతి పొందిన కార్టూనిస్టులకు శుభాకాంక్షలు! -ఎడిటర్



# అతనే హీరో

గంగాధర్ వడ్లమన్నాటి, 9908445969

**ఆ సినిమా స్టూడియోలో అంతా చాలా కోలాహలంగా ఉంది.**

**కనుచూపు మేరలోనే రెండు, మూడు సినిమాల షూటింగులు జరుగుతున్నాయి.శేఖరం గొప్ప అనుభూతికి లోనైనట్టు, నోరెళ్ళబెట్టి, కళ్ళు పత్తికాయలంత చేసి మరీ చూస్తున్నాడు. అంతా ఉరుకులు, పరుగులే.**

శేఖరం ఇలా సినిమా షూటింగ్‌కి రావడం ఇదే మొదటిసారి. అతనితో పాటు అతని ఇద్దరు స్నేహితులు కూడా వచ్చారు.

అతని గ్రామం జిల్లేడు మల్లి, విశాఖ నుండి రెండొందల కిలోమీటర్లు.

శేఖరం, హీరో పిల్లబాబు అభిమాని. అతన్ని చూడాలని, అంత దూరం నుండి హైదరాబాద్ వచ్చాడు.

శేఖరం కేవలం అభిమాని మాత్రమే కాదు. పిల్లబాబు ఫాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కూడా. అతని సినిమాలు చూసి, చాలా విషయాల్లో ఇన్‌స్పైర్ అయ్యాడు. పరులకి సాయం చేయడం... అమ్మాయిలని గౌరవించడం... చక్కగా మాట్లాడటం... ఇలా!

శేఖరం పెద్దగా చదువుకోలేదు...పెద్ద బజారులో చిన్న సూపర్ మార్కెట్ నడుపుతాడు.

ఇంతలో ఆ హీరో గారి షూటింగ్ జరుగుతున్న ప్రదేశానికి చేరుకున్నాడు. హీరో మీద ఒక్కసారి తీసిన ముక్కే, మళ్ళీ, మళ్ళీ తీస్తున్నారు. పిల్లబాబు కూడా ఆ చిన్న డైలాగ్‌ని ముక్కి ముక్కి చెబుతున్నాడు.

అది చూసిన శేఖరం– 'అబ్బా! ఈ హీరో గారికి ఎంత ఓపిక రా బాబూ!... నిజంగా గ్రేట్!!' అనుకున్నాడు మనసులో.

ఆ సీన్ షూట్ చేసేసాక హీరో గారు పక్కకి వెళ్ళి కూర్చున్నారు. అతని చుట్టూ కొంత మంది నిల్చుని ఉన్నారు.

శేఖరం,చిన్న నవ్వు నవ్వి ఆ హీరో గారి పి.ఏకి సైగ చేశాడు. అతను ఇదివరలో కొన్ని సార్లు వీడియో కాల్‌లో మాట్లాడడంతో, గుర్తు పట్టినట్టు సైగ చేసి, దగ్గరకి రమ్మన్నాడు.

"ఎలా ఉన్నారూ...ఏవిటీ?" అని క్షేమ సమాచారాలూ అవీ అడిగిన తరువాత–

"రండి! హీరో గారితో మాట్లాడుదురు గానీ" అని ఆయన దగ్గరకు తీసుకువెళ్ళాడు.

శేఖరం, అతని స్నేహితులూ కాస్త దూరంగా నిల్చున్నారు. నిదానంగా తన ఫోన్ చూసుకుంటున్న హీరో పిల్లబాబు దగ్గరికి వెళ్ళిన పి.ఏ, వినయంగా ఆ హీరోగారి దగ్గర వంగి–

"సార్! మీకోసం చాలా దూరం నుండి మీ ఫాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వచ్చారు సార్!" చెప్పాడు గుస గుసగా.

వాళ్ళందరి వంకా ఓ సారి చూశాడు హీరో.

అతను చూడగానే శేఖరం, అతని స్నేహితులూ పళ్ళన్నీ బయట పెట్టి ఉత్సాహంగా నవ్వేస్తూ... నమస్కరిస్తూ తెగ సంబరపడిపోయారు.

అది చూసిన పిల్లబాబు, ముక్కుమీద ఎవరో బలంగా గుద్దినట్టు ముఖం చిట్లిస్తూ–

"ఎవరయ్యా ఆ పల్లెటూరి మేళం... షాట్‌లో బిజీగా ఉన్నాను. ఇప్పుడా వీళ్ళతో కలవడం? వాళ్ళ మొహాలు చూస్తేనే మహా చిరాకేస్తోంది నాకు!" చెప్పాడు విసుగ్గా.

"అలా అనకండి సార్! ఓ పది నిమిషాలు మిమ్మల్ని పలకరించి, ఓ దండ వేసి, ఓ శాలువా కప్పేసి వెళ్ళిపోతారు. అది వారికి ఓ మంచి జ్ఞాపకంగా మిగిలిపోతుంది సార్!" చెప్పాడు.

"సరేలే! తరువాత షాట్ అయ్యాక పిలువు! వాళ్ళని చూస్తుంటే, ఒకేసారి వచ్చి మీద పడేలా ఉన్నారు. కొంచెం దూరంగా నిలబడమను!" విసుక్కున్నాడు.

పి.ఏ వేగంగా నడిచి వచ్చి–

"శేఖరంగారూ! మీ అందర్నీ చూసి హీరో గారు చాలా సంతోషపడ్డారు. ఇంత వీలు చేసుకుని, అంత మూలనుండి ఆయనపై అభిమానంతో వచ్చారు కనుక, మీరు నిజమైన అభిమానులని కొనియాడారు. అయితే...సార్ కొంచెం బిజీగా ఉన్నారు. షాట్ కూడా ఉంది. ఆ షాట్ అయిపోయిన తరువాత మీతో ఓ పది నిమిషాల వరకూ మాట్లాడతారు. ఆ తరువాత మీరు ఆయనతో ఫోటోలు కూడా దిగొచ్చు...కాళ్ళ మీద పడటం, కావలించుకోవడం లాంటివి చేయొద్దు. కాస్త దూరంగా ఉండాలి మరి!" చెప్పాడు పి.ఏ కాస్త మొహమాటంగా.






"ఎంత మాట! తప్పక అలానే చేద్దాం. కానీ ఎప్పటి నుండో షూటింగ్ చూడాలని మహా ఆశ. అదీ మా హీరో గారి షూటింగు. కొంచెం దగ్గర నుండి చూడాలని ఆశ!..." చెప్పాడు శేఖరం తల గోక్కుంటూ.

"దానికేముంది రండి!" అంటూ హీరోగారి దగ్గరగా తీసుకు వెళ్ళి నిల్చోబెట్టాడాయన.

హీరో పిల్లబాబు దగ్గరకి, ఓ అసిస్టెంట్ డైరెక్టర్ వచ్చి సీన్ వివరిస్తున్నాడు.

"బాబూ! ఇప్పుడు మీరు మరమరాల ఉండ తింటూ... రోడ్డు మీద నడిచి వెళ్తుంటారు. అంతలో ఓ ముసలావిడ చూసుకోకుండా రోడ్డు దాటుతూ ఉంటుంది. అది చూసి మీరు, చచ్చింది ముసల్ది అని మనసులో అనుకుం టారు కానీ, పెద్దగా పట్టించుకోకుండా... మళ్ళీ మరమరాల ఉండ తినడంలో నిమగ్నమై పోతారు. ఇంతలో ఓ అమ్మాయి, నాన్నమ్మా అంటూ చెవులు మూసుకుని ఆ ముసలావిడ్ని పిలుస్తుంది. అప్పుడే మీరు మొదటిసారిగా హీరోయిన్ని చూస్తారు. దాంతో ఆమె దగ్గర మంచి మార్కులు కొట్టేయాలని, తింటున్న మరమరాల ఉండ నేలకేసి కొట్టి, బంతిలా ఓ గెంతు గెంతి ఆమెని ఇటు లాగేస్తారు.

దాంతో ఆ ముసలావిడ మీపై పడుతుంది. తర్వాత మీకు దండం పెడుతుంది... అది చూసిన హీరోయిన్ మీపై మనసుపడుతుంది.

### ఫన్ కార్నర్

మనతో ఏమాత్రం
పరిచయం లేకపోయినా
నవ్వమని ప్రోత్సహించేది
ఇద్దరే!
ఒకరు ఫోటోగ్రాఫర్,
రెండు హాస్యానందం ఎడిటర్.




కట్ చేస్తే, నువ్వు ఉల్లిపాయ నేను సద్ది కూడు, నువ్వు ఎండు చేప నేను పప్పుచారు అనే డ్యూయట్ వస్తుంది సార్!" చెప్పాడతను.

అది విన్న పిల్లబాబు, ఈ సారి చేతిమీద గొంగళి పురుగు పాకినట్టు మొహం పెట్టి...

"అంతా బానే ఉంది కానీ, ఆ ముసలావిడ నా మీద పడుతుందా!... యాక్! ఛీ పాడు. ఆ ముసలిదాన్నీ, దాని కంపునీ ఎవరు భరిస్తారూ?!" అడిగాడు హీరో.

"అందుకే సార్! ముసలమ్మ వేషంలో కూడా పడుచమ్మాయినే పెట్టాం. కాకపోతే ముసలి దానిలా మేకప్ వేశాం అంతే!" చెప్పాడాయన.

అది విన్న పిల్లబాబు సిగ్గు పడుతూ–

"మరి చెప్పవేం!... నా మనసు తెలుసుకున్నారు మీరు!" అంటూ మురిసిపోయాడు.

ఇంతలో షాట్ రెడీ అయింది.

షూటింగులో, పొరబాట్న ఆమెని కాపాడబోయి... పిల్లబాబే ఆమెని కారు ముందుకి తోసేసాడు. ఆమెకి బాగా దెబ్బలు తగిలాయి.

"వెంటనే హాస్పిటల్‌కి తీసుకువెళ్ళాలి" అన్నాడు డైరెక్టర్.

పి.ఏ పరుగెత్తుకుంటూ వచ్చి– "సార్! మీ కారు ఓ మారు ఇమ్మని అడుగుతున్నారు సార్! అన్ని కార్లూ, స్టూడియో పార్కింగ్ ప్లేస్‌లో పార్క్ చేశారట!... లొకేషన్‌లోకి మీ కారు మాత్రమే వచ్చింది. మీ కారు ఇస్తే..."అంటూ నసిగాడు.

"ఏం మాట్లాడుతున్నావ్?! బుర్ర ఉందా? నాది కాస్ట్‌లీ కార్. బ్లడ్ అదీ అంటుకుంటే ఎలా?..." చెప్పాడు.

ఇంతలో డైరెక్టర్ వచ్చి "ఏమైంది?..." అడిగాడు పి.ఏని. గుసగుసగా.

"మీకు తెలీదా సార్! మన హీరోగారి మనసు. కార్ తీసుకెళ్ళమన్నారు. ఈ చిన్న విషయం కూడా నన్ను అడగాలా అని నాపై కొప్పడ్డారు. బాబుగారి డ్రైవర్‌ని పిలవండి!" అని ఆమెని కారులో ఎక్కించారు.

దాంతో అక్కడున్న వారు– "పిల్లబాబుగారికి జై... పిల్లబాబు వర్ధిల్లాలి, అనాస, సమోసా పిల్లబాబు మనసు వెన్నపూస. విక్స్, హార్లిక్స్ పిల్లబాబే కేరాఫ్ సక్సెస్" అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

ప్రెస్ వాళ్ళూ, మిగతా వాళ్ళూ ఉండటంతో లోలోనే నలిగి పోయాడు.

ఆ తరువాత ఆమెని హాస్పిటల్‌కి తీసుకుని వెళ్ళారు.

పి.ఏ– "హమ్మయ!" అని ఊపిరి పీల్చుకున్నాడు. తరువాత, శేఖరం దగ్గరకి వచ్చి–

"ఇవన్నీ షూటింగ్‌లో కామన్ అండీ. రండి హీరో గారి దగ్గరకి వెళ్దాం!" చెప్పాడు పి.ఏ.

"సరే, కానీ అంత కన్నా ముందు మీతో ఓ సెల్ఫీ..." అడిగాడు శేఖరం.

"నాతోనా?" అన్నాడు.

"మీతోనే! హీరోని చూసే అవకాశం కలిగించారు... అందుకే!!" నసిగాడు.

"సరే!" అని ఫోటో దిగాక, వాళ్ళు తెచ్చిన శాలువా కప్పి, పూలదండ కూడా వేశారు.


పి.ఏ.కి ఏం అర్థం కాలేదు.

"ఇందాక కార్ అడిగితే ఆ రీల్ హీరో ఏమన్నాడో విన్నాం. మీరు అలా చెప్పి ఉండకపోతే, ఆమె ప్రాణం పోయేది. మీరే రియల్ హీరో, అందుకే ఈ చిరు సన్మానం!" అన్నారు.

ఇంతలో హీరో పిల్లబాబు అక్కడికి వచ్చి–

"ఏం జరుగుతోంది ఇక్కడ? వాళ్ళేంటీ, నీకు పూలమాలలు వేశారు?!" అని అరుస్తున్న అరుపులు శేఖరం చెవిన పడనే పడ్డాయి.

చిన్నగా నవ్వి ముందుకి నడిచేశాడు, ఓ మంచి వ్యక్తిని కలిసాడన్న సంతృప్తితో.




# వెర్రి మాలోకం



పి. ప్రియాంక

*Cartoons: Nagisetty*




**ఒ**కరోజు హుషారుగా ఫ్రెండ్స్‌ని పార్టీకి పిలిచాడు మాలోకం.

"విషయం ఏమిటి"ని అడిగారు ఫ్రెండ్స్.

"డాక్టర్ నిన్న నాకు చెకప్ చేసి 'బ్రెయిన్ ట్యూమర్' ఉందని చెప్పాడు. ఇప్పటికైనె ఒప్పుకుంటారా... నాకు బ్రెయిన్ ఉందని!" – ఆనందంగా చెప్పాడు మాలోకం.



**"ఎం**దుకు... కారుని ఇలా స్పీడ్‌గా డ్రైవ్ చేస్తున్నారు?" అడిగింది భార్య.

"కారు బ్రేకులు ఫెయిలయ్యాయి. యాక్సి డెంట్ అవ్వక ముందే ఇంటికి చేరిపోవా లని!" చెప్పాడు మాలోకం.

**"ను**వ్వు నన్ను మోసం చేసి ఈ రేడియోని అంటకట్టావు."

"లేదు బాబూ!... నేను నీకు మంచి రేడియోనే ఇచ్చాను."

"రేడియో మీద 'మేడ్ ఇన్ జపాన్' అని ఉంది. రేడియో ఆన్ చేస్తేమో 'దిస్ ఈజ్ ఆల్ ఇండియా రేడియో' అని వస్తుందేం!" కోపంగా చెప్పాడు మాలోకం.







**హా**స్పిటల్ నుండి వచ్చిన రోజునుండి రోజూ వంటగదిలోకెళ్ళి పంచదార డబ్బా తెరచి మళ్ళీ మూత పెట్టేస్తున్నాడు మన మాలోకం.

ఇది గమనించిన అతని భార్య వారం తరువాత విషయం ఏమిటని అడిగింది.

"డాక్టర్ రోజూ షుగర్ చెక్ చేసుకో మన్నాడు" అని సమాధానం చెప్పాడు మాలోకం.




**"నే**నీరోజు పది రూపాయలు ఆదా చేసాను తెలుసా?..." చెప్పాడు మాలోకం.

"ఎలా?!" ఆత్రంగా అడిగింది భార్య.

"నేను ఎక్కవలసిన బస్సు చాలా రద్దీగా ఉన్నందువలన ఆ బస్సు వెనకాల పరుగెత్తు కుంటూ వచ్చేసా!"

"మీ తెలివి తెల్లారినట్లే ఉంది. ఏ కారు వెనకాలనైనా పరిగెడితే మూడువందలు ఆదా అయ్యేది కదా!" కోపంగా అన్నదా భర్తకు తగ్గ భార్య.

**అ**ద్దెకుంటున్న ఇంటినుంచి మరో ఇంటికి మారాలని... రోజూ గొడవ చేస్తుంది మాలోకం భార్య.

"మన అద్దె మూడువేలే... మా అక్క ఐదు వేలు అద్దె చెల్లిస్తోంది. మనమూ ఎక్కువ అద్దె ఇచ్చి మంచి ఇంటికి మారదాం!"

మాలోకానికి ఆ ఇళ్ళుమారడం ఇష్టం లేదు. అందుకే ఓ ప్లాన్ వేశాడు.

"నీ కోరిక ప్రకారం ఈ నెలనుంచి మనం ఎక్కువ అద్దె ఇంట్లో ఉండబోతున్నాం."



"నిజంగా! ఎక్కడ చూశారు ఇళ్ళు? అద్దె ఎంత?" ఆత్రంగా అడిగింది భార్య.

"అద్దె ఆరువేలు! ఇదే ఇళ్ళు! ఓనర్‌ని బ్రతి మాలి బామాలి ఒప్పించాను." నవ్వుతూ చెప్పాడు మాలోకం!

# గొడవ....గొడవ....

డా॥ డి.ఎన్.వి.రామశర్మ, 9663526008

**"ఏమండోయ్ ఇది విన్నారా?!..." రెండుసార్లు అడుగుతున్నా తన మాటలను చెవికెక్కించుకోకుండా, కనీసం ఇటువైపు కూడా చూడకుండా తాపీగా కాఫీ తాగుతున్న భర్త సుందరయ్యతో– "ఏమిటీ? చెవుడు మాలోకం... నే చెప్పేది వినబడుతుందా? కాస్త ఇటు వినండి!" అంటూ గట్టి కంఠస్వరంతో హెచ్చరిస్తూ రవీమని విసిరేసింది చేతిలోని గరిటని సుబ్బమ్మ.**

తృటిలో ప్రమాదాన్నుంచి తప్పించుకుని–

"ఏమైంది?... నీ మాట తప్ప వేరే ఇంకేం వినగలను?" అన్నాడు టీవీలో వస్తున్న ఆధ్యాత్మిక ప్రసంగం విందామనుకున్నా... అత్తా కోడళ్ళ సీరియళ్ళు తప్ప వేరే చూసే యోగం ఎపుడో పోగొట్టుకున్న సుందరయ్య కాస్త నీరసంగా.

ఏదన్నా చెప్తుంటే వినకపోతే ఇది షరా మామూలే!... విసిరేయడం... అది గురి తప్పడం... మామూలే.

గురి సరిగా ఉంటే బొప్పలతో నలుగురి ముందూ తిరగలేకపోయేవాడే సుందరయ్య. అదృష్టం కాబోలు... ప్రాక్టీస్ చేయకుండా విసరడమే మంచిదైందని, అలాంటి క్లాసులెక్కడన్నా పొరబాటున ఉన్నా సుబ్బమ్మకు తెలియకూడదని ఇష్ట దేవుడికి మనసులోనే మనవి చేసుకున్నాడు మరొక్కసారి.

"పక్కింటోళ్ళు ఈరోజు తెగ అరుచుకుంటున్నారండీ..." మొహాన్ని ఇంతలా పేద్దది చేసి, కొత్త వెలుగులను నింపుకుని... చెప్పింది సుబ్బమ్మ.

"అవునా?!..." అంతగా పట్టించుకోనట్టుగా అన్నాడు సుందరయ్య.

"అదేంటీ?... అంత పెద్ద తతంగం జరుగుతుంటే... మీకేదీ పట్టనట్టుగా..." కళ్ళను కథాకళి లెవల్లో తిప్పుతూ అన్నది సుబ్బమ్మ.

"వాళ్ళ ఇళ్ళల్లోని గొడవలు మనకెందుకు?" వేదాంతం చెప్పబోయే సుందరయ్యను చెప్పనివ్వకుండా మధ్యలోనే– "భలే వారే!... వాళ్ళ విషయం కాకపోతే ఇంకెవరుంటారేం మాకు... ఉద్యోగం చేస్తే బోలెడు చుట్టు పక్కలవాళ్ళ కథలు వినడానికి, చూడటానికి దొరికేవి... సర్లే..." ఉద్యోగం చేయాలనుకున్న తన కోరిక అపుడపుడూ అలా బయట పెడుతుంటుంది. కడుపు ఉబ్బరం ఇంకా తగ్గక...

"రెండేళ్ళయింది వాళ్ల కోడలు అడుగుపెట్టి. ఒక్కసారి కూడా ఆ మీనాక్షమ్మ ఆ కోడలు పిల్ల మధ్య ఒక్క గొడవా కనలేదు. కనీసం చిన్న అరుపైనా వినబడలేదు...ఎట్లా సాధ్యం? అనే అనుకుంటున్నానా... ఈ రోజు నా అనుమానం పటాపంచలైంది..." తెగ ఆనంద పడుతూ చెప్పింది.

భారీకాయంతో పాటుగా మాట కూడా చాలా కటువే సుబ్బమ్మది.

పక్కింటోళ్ళు ఎపుడు కొట్టుకుంటారో చూద్దామన్న తహతహ మరీ పెరిగిన సుబ్బమ్మకు ఇపుడు కాస్తంత ఊరట కలుగుతోంది... ఆ సంతోషకర వార్త సుందరయ్యకు చెప్పాలనే ఈ హడావిడంతా.

"పొరుగిల్లు అంటే ఎలా ఉండాలి. మూడు అరుపులూ... ఆరు తగువుల్లా ఉంటే మాకూ కాస్త టైమ్ పాసూ...."

"అవునవును! నీకేం తోస్తుందులే?... ఓ పది రోజులేగా... పుట్టింటికెళ్ళిన మన కోడలు కుసుమ తిరిగి వస్తుందిగా..." అన్నాడు సుందరయ్య.


"మన కుసుమ... చాలా మంచి పిల్ల!" ఆ మాట వినేసరికి సుందరయ్యకు ఆశ్చర్యం కలిగింది.

"అదే ఆ మీనాక్షమ్మ కోడలు అణుకువ అనుకున్నా..! అమ్మో! అమ్మో!! అత్తగారి మీద తెగ ఎగబడుతోంది. అంత పెద్ద గొంతేసుకొని." చెప్పింది సుబ్బమ్మ.

"మీనాక్షమ్మకు ట్రైనింగ్ ఇవ్వకపోయావా?" నవ్వుకుంటూ అన్నాడు సుందరయ్య.

"నిజమే! కోడలు అన్నన్ని మాటలంటూంటే ఎదురు తిరగలేనట్టుగా ఉంది. రేపు గుడిలో కలిస్తే చెప్తా!"

"నే ఊరికే అన్నా గానీ, వాళ్ళ మధ్య పుల్లలు పెట్టావా ఏంది?!" అన్నాడు సుందరయ్య.





అత్తాకోడళ్ళ మధ్య పుల్లలే అక్కరలేదు...ఓ ఆకు వచ్చినా చాలు కాలిపోతుంది అని భావిస్తుంటాడు సుందరయ్య.

ఈ లోగా ఠంగ్ ఠంగ్న ఇంటి బెల్లు మోగడంతో తలుపు తీసింది సుందరమ్మ.

"రేపటి ఎపిసోడ్‌కు ఆడియో త్వరగా కావాలండీ!" అటూ ఇటూ చూడకుండా డైరెక్ట్ గా అడిగాడు వచ్చినవాడు.

"అర్థం కాలా బాబూ!... ఏం ఆడియో?! ఏం వీడియో? ఇంతకీ ఎవరు కావాలి నీకు?" అడిగింది సుబ్బమ్మ.

"ఇది మీనాక్షి గారిల్లేనా?... తెల్ల జుత్తు ఉందిగా మీకు... మీరే మీనాక్షి గారు... నేను పొరబడతానా?" హడావుడిలో కూడా కాస్త గర్వంగా అడిగాడు.

"ఆఁ! తెల్లజుత్తున్నవాళ్ళందరూ మీనాక్షిలేనా బాబూ! " కోపంగా అంది.

"ఐనా... నువ్వెక్కడినుంచీ వస్తున్నావ్?"

"రేడియో స్టేషన్ నుంచీ...'మనవాళ్లేనోయ్' ప్రోగ్రాం నుంచొస్తున్నా." అత్తాకోడళ్ళ సమరం నాటిక కోసం ఆడియో మొత్తం పార్ట్ ఇవ్వమని పంపారు డైరెక్టర్‌గారు... ఒక పార్టే మీకు ఇచ్చారట. ఇంతకీ మీరు మీనాక్షి గారే కదా! అడిగాడు

"నేనే!!" అని అబద్ధం చెప్పి ఆ కవర్ తీసుకుని వాణ్ణి పంపించింది.

కవర్ మీద పక్కింటి నంబరు కాకుండా సుబ్బమ్మ ఇంటి నంబరు వేసుంది. అందుకే వాడిక్కడికొచ్చాడు. ఐనా కవరులో ఏముందో చూద్దామన్న కుతూహలంతో దాన్ని ఓపెన్ చేసి చూసి చదివింది.

అప్పటివరకూ ఉన్న ఆనందం ఒక్కసారి దుబుక్కుమంది.

"ఏమైందీ?" అంటూ వచ్చి సుందరయ్య ఆ పేజీలను చదివాడు.

మొదటి పార్ట్ రెండవ పార్ట్ అంటూ రాసిన కాగితాలు.

"అందులోని మాటలే నేను విన్నది. అంటే పక్కింటి అత్తాకోడళ్ళు ఆ రేడియో నాటకంలో తగువు సీన్లోని డైలాగ్స్ ఆడియోగా చేస్తున్నారన్న మాట" అంటూ కోపంగా రెండవ భాగాన్ని ముక్కలు ముక్కలుగా చించేసింది సుబ్బమ్మ.

కరోనా కాలంలో రేడియోస్టేషన్ దాకా ఎందుకూ రావడమని ఇంట్లోనే ఆర్టిస్టులైన మీనాక్షమ్మ ఆమె కోడలు ఇద్దరితో రికార్డింగ్ చేయిస్తున్నారని తెలుసుకున్నాడు సుందరయ్య.

"పోనీ లేవే... ఎపుడో ఒకపుడు తగువు పెట్టుకుంటారులే... నీరసం వస్తోంది. కాస్త వంటైనా వండు!" అన్నాడు సుందరయ్య.

"ఈ గొడవ నిజం కాదా!... అయ్యో!!... వాళ్ళ దిమ్మ దిరగా... సమయమంతా వృథా నాయె. మీరు కాస్త ఆ గిన్నెలు కడిగివ్వండి!" అంటూ సుందరయ్యకు పని చెప్పి విసురుగా వెళ్ళింది వంటింట్లోకి సుబ్బమ్మ.

"విషయమేమిటంటేనండీ...అందరూ అత్తా కోడళ్ళు జుట్లు పట్టుకోరూ, గొడవలూ పడరు, సఖ్యంగా ఉండేవారెందరో ఉన్నారు!" అని తన ప్రత్యేక ధోరణిలో ప్రవచిస్తున్న గనారా గారి ప్రసంగం వస్తున్న ఆ టీవీ ఛానల్ పెట్టి ఉంటే ఇద్దరూ విని ఉండేవారు.

కానీ అక్కడ నడుస్తున్న వేరే ఛానల్‌లో... ప్రస్తుతం రెండువేల ఎపిసోడు 'అత్తా? కోడలా?' వస్తోంది కదా! కనీసం ఇందులోనైనా వచ్చే యుద్ధాలు చూద్దామని ఆ టీవీ సీరియల్ ముందు కూర్చుంది కూర తరుగుతూ సుబ్బమ్మ.

## ఫన్ కార్నర్

మీరు మౌనంగా ఉంటే
అది యోగ.
మీ భార్య మౌనంగా ఉంటే
అది యోగం.

# వరవీణా మృదుపాణి

కోటమర్తి రాధా హిమబిందు,9440764378

**మృదుపాణి మనసు చిందులేస్తూ నాట్యం చేయసాగింది. ఈ ప్రపంచంలో తనంత గొప్పవాడు ఇంకెవరు లేరన్నంతగా గుండెబలం చాలానే పెరిగింది. తన పక్కన తనకు అత్యంత సన్నిహితంగా కూర్చుని ఓ అందాలరాశి. అందమైన పల్లెటూరి అమ్మాయి రెండు నిమిషాల క్రితమే తన భార్య అయింది.**

చాలామందిలాగానే తనూ నాలుగు మ్యాట్రిమోనీలలో తన పేరు రిజిస్టర్ చేయించుకున్నాడు. పది పదిహేను సంబంధాలు మాకు మీ ప్రొఫైల్ నచ్చింది అంటూ ఫోన్లుకూడా చేశారు గాని తనే ఎవరికీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేకపోయాడు. కారణం పల్లెటూరి అమ్మాయిని జీవిత భాగస్వామిగా చేసుకోవాలని.

చదువు తక్కువ అయినా అభ్యంతరం చెప్పకుండా పెళ్లి చేసుకోవాలనే కోరిక. ఆ ఆలోచన మనసులో పెట్టుకొనే వెతకసాగాడు.

ఓరోజు ఉదయాన్నే తీరిగ్గా లాప్టాప్‌లో కుస్తీ పట్టాడు. వరవీణ చమక్కుమంది. వెతకపోయిన మెరుపుతీగ మనసుకు తగిలింది.

అంతే! వివరాలు... వీర ప్రయత్నాలు... ఫలితం పెళ్లిచూపులు!

ఒక్కతే అమ్మాయి బోలెడంత ఆస్తి... ఒక్కడే అబ్బాయి మంచి విద్యావంతుడు...అంతకు మించి గొప్ప ఉద్యోగస్తుడు... పైగా హ్యాండ్‌సమ్... మహానగరంలో కాపురం.

"అబ్బాయి పేరు ఎక్కడా విన్నట్లుగా లేదు... వెరైటీగా ఉండాలని ఆ రోజుల్లోనే మోడ్రన్‌గా ఆలోచించారా లేకా..." అనబోతూ భార్య ఉరిమి చూసేసరికి మౌనంగా ఉండిపోయాడు అమ్మాయి చిన్నాన్న.

"అబ్బో! కాబోయే చిన్న వియ్యంకులుగారు గడసరే. పేరులో కూపీ కూడా లాగుతున్నారు. మా అమ్మగారికి అమృతపాణిలంటే మహా ఇష్టం... ఎంత ఇష్టం అంటే నాకు కొడుకు పుట్టినా కూతురు పుట్టినా ఆ పేరు పెట్టాలన్నంత తపన. పాపం! ఆవిడ చావు కూడా అలాగే వచ్చింది. పండు తింటూనే ప్రాణం విడిచింది... ఇదిగో ఈ వీర మనోహర



రాయలు పుట్టాడు ఏంటి కంగారు చూస్తున్నారు ఆ పేరు పెట్టలేదు లెండి... ఏదో సరదాగా అన్నాను. అమ్మలేదు కదా అని ఆవిడ ఇష్టాన్ని గౌరవించకుండా ఉంటానా... అమృతపాణి అనే పెట్టాను."

"ఆహా ఎంత మంచి మనసు మీది!" అచ్చెరవొందాడు అమ్మాయితండ్రి.

"వాడు ఎదుగుతున్న కొద్దీ ఆ పేరు అందరికీ నవ్వులాటగా అయిపోయింది... స్కూల్లో చేర్చే ముందు నా భార్య నేను ఆలోచించి పేరు ఇలా మార్చాం!" అంటూ పేరులో పరమార్థాన్ని వివరించి ముగించాడు అబ్బాయి తండ్రి.

"మరి... మీ అమ్మాయి పేరు..." అంటూ నసిగింది అబ్బాయి తల్లి.

"మా అమ్మగారు వీణ వాయించేది. నాన్న గారి పేరు వరహాలరావు. మా పెద్దక్క పేరు వనజ.. రెండో అక్క పేరు లోచన... రాజసులోచన. మూడో అక్క పేరు రాణి... చెల్లెలు పేరు కల్యాణి...అమ్మ ఎప్పుడు 'వరవీణా మృదుపాణి వనరుహలోచన రాణి' అంటూ పాడుతూ ఉండేది. నాన్న గారి పేరు తనకిష్టమైన వీణ పేరు మిగిలి ఉండటంతో ఆ రెండూ కలిపి మనవ రాలికి పెట్టుకుంది."

"బాగుంది... బాగుంది! మీరు ఇంకోటి గమనించారో లేదో మీ అమ్మాయి పేరు మా అబ్బాయి పేరు ఎంత బాగా కలిసి పోయాయో!" ఆనందోత్సాహంతో అన్నాడు అబ్బాయి తండ్రి.

"అవునండోయ్! నేను ఇంతవరకు గమనించనే లేదు... ఆహాఁ! మా అమ్మ ఆత్మ శాంతిస్తుంది!" సంతోషంగా అన్నాడు అమ్మాయి తండ్రి. అలా హాల్లో వాళ్లంతా కబుర్లు ఆడుకుంటుంటే... గదిలో వరవీణ మృదుపాణి మనసు విప్పి మాట్లాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

"నాకు మీరు నచ్చారు.. మరి మీకు నేను?"

"నచ్చారు!... కాకపోతే..."

"ఇంకేం మాట్లాడకండి... ఓకే కదా!?"

"అలా అని కాదు..."

వరవీణ అలా మాట్లాడేసరికి క్షణకాలం డీలా పడిపోయాడు మృదుపాణి.

మరుక్షణంలోనే తనను తనే రీఛార్జ్ చేసు




కుంటూ హుషారుగా అన్నాడు.

"ఎప్పుడూ హైదరాబాద్ చూడలేదు కదా! వారానికొకటి అక్కడ అన్ని ప్లేసెస్ చూసేసరికి... ఏడాది గడిచిపోతుంది"

"అవుననుకోండి..." దిగాలుగా అంది.

"టీవీ నీకు ఇంట్రెస్టే కదా సీరియల్స్ చూసే లోపలే నేను ఇంట్లో ఉంటాను... అసలు కొన్ని సీరియల్స్ఇంకా మిగులు తాయేమో?"

"ఛ! నేను అసలు సీరియళ్లే చూడను. న్యూస్ ఛానల్స్ అంటే ఇష్టం అంతే!"

"ఏంటి? నిజమా!! మీ వాళ్లతో కలిసి సీరియల్స్ చూసి అలా అలవాటు పడి పోయావేమో అనుకున్నాను వెరీసారీ.. నేనూ నిజంగా ఓన్లీ న్యూస్‌చానల్స్ మాత్రమే చూస్తాను! చూశారా, మన ఇష్టాలు ఎలా కలుస్తున్నాయో?"

"మరి... నన్ను బాగా చూసుకుంటారా?"

"ఓc!... బ్రహ్మాండంగా!"

'ఇంత ఆస్తిని, ఇంత ముద్దుగుమ్మని నా జీవి తానికి ఎటాచ్ చేస్తుంటే... చూసుకోవటమా? పువ్వుల్లో కూర్చోబెట్టి కొలుచుకోనూ?' మనసులో అనుకున్నాడు మృదుపాణి.

"నన్ను బాధ పెట్టకూడదు... ప్రేమగా చూసు కోవాలి నా మాట కాదనకూడదు!"


"అస్సలు బాధ పెట్టను... బోలెడంత ప్రేమగా చాలా బాగా చూసుకుంటాను... నీ మాట మీదనే నడుస్తాను.. పరిగెత్తుతాను.. ఆగిపోతాను!" మితి మీరిన ఆనందంతో చేతిలో చేయి వేసి మాట ఇచ్చాడు మృదుపాణి.

## ఫన్ కార్నర్

'పెళ్లయ్యాక మీరు నన్ను ప్రేమించడం మానేశారు.' అంది భార్య!

'పరీక్షలు అయిపోయాక ఇంకా ఎవరైనా ప్రిపేర్ అవుతారా...' అన్నాడు భర్త.

## నవ్వే ఆనందం




"ఏంటి ఏదో ధ్యాసలో ఉన్నారు?" వరవీణ తట్టి మరీ అడిగేసరికి ఉలిక్కిపడ్డాడు మృదుపాణి.

"ఏం లేదు! ఏ ధ్యాస... ధ్యానం అయినా నీ గురించే! అవునూ... నిన్ను వీణా అని పిలవనా?"

"వద్దు! వరాలు అనే పిలవండి... అప్పుడు మా వాళ్ళంతా నాతో ఉన్నట్లు ఉంటుంది!"

"అలాగే! అలాగే!! మరి నేను నీకు నచ్చినట్లేనా?"

సిగ్గుపడి బయటకు పరిగెత్తింది వరవీణ.

మృదుపాణి గుండె పెద్ద గుమ్మడికాయంత అయింది.

✦ ✦ ✦

పుట్టినప్పటినుండి చుట్టుపక్కల ఊళ్లవరకు తప్ప దూరంగా ఏ ఊళ్లకు వెళ్ళని వరవీణ హనీమూన్‌కు వెళ్లి వచ్చింది.

భర్తతో ఆనందంగారోజులు గడిచాయని ఉప్పొంగిపోయింది. హైదరాబాదులో కాపురం మొదలైంది. వరవీణ వెంట వచ్చిన అమ్మా నాన్న... అత్తయ్యలు మామయ్యలు... చిన్నమ్మలు చిన్నాన్నలు వగైరాలంతా వెళ్ళిన తర్వాత హాయిగా ఊపిరి పీల్చుకున్నాడు మృదుపాణి.

రెండు రోజులు గడిచాయి.

"వరాలూ! ఈ రోజు ఆఫీస్‌కి వెళ్తానేం!"

"వద్దు!... నాకు ఇష్టం లేదు!"

"ఇష్టం లేదంటే ఎలా? ఉద్యోగానికి వెళితేనే కదా శాలరీ వస్తుంది... మనం సంతోషంగా గడపగలం!"

"అమ్మో! వద్దు!! మీకేం కావాలో చెప్పండి... నాన్నకి ఫోన్ చేస్తాను. నాన్న ఇస్తారు!"

"అల్లుడని మర్యాదతో అదో ఇదో ఇస్తారు... జీతం మాటేమిటి?"

"వద్దు! నేను మిమ్మల్ని ఒంటరిగా పంపను!"

"ఏంటి!? ఒంటరిగా పంపవా?...ఎక్కడికి వెళ్తున్నానని? ఉద్యోగం చేసుకోవటానికేగా! యుద్ధానికి వెళుతున్నట్లు అలా మాట్లాడతావేం? మళ్లీ నీ బాడీగార్డ్సని పిలిపిస్తావా?" గొణికినట్లు అన్నాడు.

"మీరు ఏమైనా అనుకోండి..."

మృదుపాణికి కాస్తా చిర్రెత్తింది... ఓపిక కూడా నశించిపోయింది

'పెళ్లి... హనీమూన్... కాపురం... మామగారు ఇచ్చిన ఆస్తి... వస్తువులు... డబ్బు అండదండలు... ఇవన్నీ బాగానే ఉన్నాయి... కానీ పిచ్చి మొద్దు...ఉద్యోగానికి వెళ్లద్దంటుందేమిటి?' మనసులో మథన పడ్డాడు.


టపటపమంటూ చినుకులు పడ్డాయి.

గుమ్మం దాకా వెళ్ళింది వరవీణ. నిమిషాల్లోనే పెద్ద జల్లుగా మారి ఉరుములు మెరుపులు మొదలయ్యాయి.

"అమ్మో! ఎంత పెద్ద వర్షమో?" పరుగున వచ్చి టీవీ ఆన్ చేసింది.

"టైం అయిపోతుంది... ఇప్పుడు టీవీ ఏంటి?" రిమోట్ లాక్కొని ఆఫ్ చేశాడు.

"మీరు ఏమైనా అనుకోండి ఇంత వర్షంలో మిమ్మల్ని పంపను!"



## ఆన్‌లైన్ జిందగీ

వడ్డేపల్లి వెంకటేశ్



"అదే.. ఎందుకు?"

"మ్యాన్ హోల్స్... మన కోసమే తయారు చేసినట్లుగా మనుషులు నేరుగా పడిపోయేందుకు రారమ్మంటూ... రెడీగా నోరు తెరుచుకుని ఉంటాయి... ఆ రోడ్లుఎలా ఉన్నాయి? వ్యాక్! అంతా మురుగుడు... ఇంతటి తెల్లటి పాదాలు అందులో నడవాలి... చక్కటి డ్రెస్ ఛండాలంగా అయిపోతుంది... మీరు వచ్చేదాకా భయం భయంగా నేను ఎదురు చూడాలి!"

"నేను పలకరిస్తుంటానుగా... మొబైల్ ఫోన్ ఉందిగా!"

"ఇలాంటి మాటలకు నేను లొంగను గాక లొంగను! నేను మిమ్మల్ని పంపను!! మీ సంబంధం వద్దు అనుకుంది ఇదిగో ఇందుకే... హైదరాబాద్ అంటేనే వద్దనుకున్నాం! మీరే ఫోన్లు చేసి వీర ప్రయత్నాలు చేసి వారితో వీరితో చెప్పించి మేము సరే అనేలా చేశారు. అదంత పోనీయండి నాకు మాట ఇచ్చారు కదా? మరి ఇప్పుడేంటి ఇలా? ఉద్యోగం మీకు ముఖ్యం కావచ్చు... కానీ మీరు నాకు అంతకంటే ముఖ్యం!"

తల పట్టుకున్నాడు మృదుపాణి.

✦ ✦ ✦

చలికాలం మొదలైంది.

"వరాలూ...లే! వాకింగ్‌కు వెళదాం!"

దఢాలున లేచి కూర్చుంది వరవీణ.


"వాకింగా?! ఇంకా నయం! పొద్దున్నే మంచు... ఎదురుగా ఎవరు వస్తున్నారో తెలియదు. ఏ వాహనమూ కనపడదు... ముందు ప్రాణాలు చల్లగుంటే చాలు. వాకింగట...వాకింగ్! అసలు వాకింగ్ ఎందుకండీ అదో స్టైల్ కాకపోతే... మనం ఏమంతలావుగా ఉన్నాం?"

"మార్నింగ్‌షోకి వెళ్దాం!"

"అమ్మో! నాకు యాక్సిడెంట్ల భయం! ఓసారి న్యూస్ ఛానల్స్ చూడండి ఎన్ని రోడ్ యాక్సిడెంట్లో..." భయంగా చెప్పింది వరవీణ.

"మా బాబాయి ఊరు వెళదామా?"?

"అక్కడ చాలామంది ఉంటారు... ఇలా మనం మాట్లాడుకోవడానికి





కుదరదు. రోడ్లు బాగుండవు. అడపాదడపా బస్సులు ఉంటాయి. కారు పోదు! పైగా యాక్సిడెంట్లు అసలు మీకేంటి బోరు? నాకర్థం కాదు!"

"పోనీ... మీ ఇంటికి వెళ్దాం!"

"అమ్మో!... ట్రైన్ యాక్సిడెంట్స్ తక్కువా?... నేను రాను!"

"నడిచి పోదామా మరి?"

"పన్నెండు గంటల ప్రయాణం.. నడవగలరా? అలా నడిచే సాహసం చేస్తానంటే మొక్కుకోనా?... మన కాపురం ఇలా పచ్చగా ఉండాలని 'షిర్డీ'కి నడిచి వస్తామని మొక్కుకోనా?"





### ఫన్ కార్నర్

ఇల్లు, తాళి.... రెండూ బాగా ఆలోచించి కట్టాలి. లేదంటే.. మొదటిది అప్పులపాలు చేస్తుంది, రెండోది తిప్పలపాలు చేస్తుంది.

"వద్దులే తల్లీ! నీకో నమస్కారం. మన కాపురం పచ్చగా ఉండటం కాదు... నల్లగా అయిపోతుంది వరాలూ...జైల్లోలాగా ఎన్నాళ్ళు ఇలా ఉంటాం?"

"అలా మాట్లాడితేనే కోపం వస్తుంది... మిమ్మల్ని జాబ్‌కు వెళ్లనిస్తున్నాగా! మీరే అలా అనుకుంటే ఇంట్లో ఉండే నేనేం అనుకోవాలి? అవునూ... మా ఊరి వైపు మీకు ట్రాన్స్ఫర్స్ ఉంటాయా? అసలు మా ఊరు ఎంత బాగుంటుంది?.. పచ్చటి పొలాలు.. చెట్లు.. కొబ్బరి నీళ్లు... చల్లదనం.. ఏ ఒక్కటన్నా ఉన్నాయా ఇక్కడ?"

"ఒక్కటైతే ఉంది... కొబ్బరినీళ్లు! ఐనా అంతా హైదరాబాద్ వచ్చేస్తుంటే... మనం మారుమూల ప్రాంతానికి వెళ్లడమా?... నో! నెవ్వర్!!"




✦ ✦ ✦

ఎండాకాలం! మండిపోయే ఎండలు... వరవీణ మృదుపాణి గురించి జాగ్రత్త సరే సరి.. ఆఫీసుకు వెళుతున్న మృదుపాణికి బాస్కెట్ అందించింది.

"భోజనం! నిన్న న్యూస్ చూశాంగా... అంతలోనే మర్చిపోతారేం... క్యాంటీన్లో ముప్పై మందికి ఫుడ్ పాయిజన్ అయింది. ఆస్పత్రి పాలు అని అన్ని చానల్స్‌లో చెప్పిందే పలు మార్లు చెప్పలేదూ... ఇదిగో ఈ క్యారియర్ భోజనం! ఈ బాటిల్‌లో మజ్జిగ. ఈ బాటిల్‌లో కొబ్బరినీళ్ళు... ఇది ఎలక్ట్రాల్... ఇది గ్లూకోస్. అరగంటకోసారి మార్చిమార్చి త్రాగండి... వేడి చేయదు. పలుచటి షర్ట్ ఓ పైజామా పెట్టాను... వీలైతే స్నానం చేసి డ్రెస్ మార్చుకోండి. ఎండ పెరిగేకొద్దీ బొంత లాంటి డ్రెస్ చిరాకేస్తుంది!"

"స్నానం చేయటానికి అది నా అత్తారిల్లు కాదు... ఆఫీస్!" అంటూ ఆ ప్యాకెట్‌ను దూరంగా విసిరికొట్టాడు మృదుపాణి.

"నా మాట వింటానన్నారు?"

"వినడం అంటే ఇలాంటివా?... టీవీలో నువ్వు చూసేవన్నీ నాకు ఆపాదించి నన్ను ఇలా కట్టడి చేయాలని అనుకోకు... వర్షాకాలం అంటు రోగాలు మొదలవుతాయి... చలికాలం ఇంకేదో.. ఎండాకాలం ఇంకేవేవో... అంటూ తెగ చెప్తుంటావు... ఇవన్నీ చాలా సహజం! నువ్వు భయపడుతూ చెప్పేవి ఎన్ని వినను?"

"మీ గురించి ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటుంటే మీరు ఎంతో సంతోషించాలి. ఏ భార్య ఇంత శ్రద్ధగా ఇంత ప్రేమగా చూసుకుంటుంది భర్తని చెప్పండి!" అంటూ చెప్తున్న వరవీణ మీద చచ్చేంత కోపం వచ్చింది మృదుపాణికి.

✦ ✦ ✦

"ఏవండీ..."

"వింటున్నా... చెప్పు!"

"కాలం మారిపోతుంది..."

"ఏ కాలం అయితే ఏముందిలే నాకు... వర్షాకాలం వచ్చేసింది... మ్యాన్‌హోల్స్ గోల వగైరాలన్నీ మళ్లీ మొదలవుతాయి అంతే గదా!"

"గోలా? అదేం కాదు ప్రేమ... అంతే! నేను మిమ్మల్ని ఉద్యోగం చేయనిస్తున్నాను. దానికి మీరు మురిసిపోవాలి!" గోముగా అంది.

"ఉద్యోగం చేయడం నావల్ల కావటం లేదు!"

"అవునా! పోనీ... ఉద్యోగం మానేస్తారా? మాఊరు వెళ్లిపోదామా? ఈ భయం నాకుండదు. ఇన్ని జాగ్రత్తలు తీసుకునే పనే ఉండదు. మనం వెళ్లి హాయిగా వ్యవసాయం చేసుకుందాం. అక్కడ మీరు బండి నడిపినా కారు నడిపినా అభ్యంతరం చెప్పను. ఈ ట్రాఫిక్ జాంలు, ఈ కాలుష్యాలు ఉండవు... చల్లటి గాలి, చక్కటి వాతావరణంలో హాయిగా బ్రతికేద్దాం! అక్కడ ఎన్ని గుళ్ళూ.. గోపురాలో... నాన్నగారికి చెప్పనా? ఎంతగా సంతోషిస్తారో..." అంటూ మొబైల్‌లో నెంబర్ క్లిక్ మనిపించబోతున్న వరవీణ నుండి కంగారుగా మొబైలును లాక్కున్నాడు మృదుపాణి.



## 'కొత్తగా' రెండు పుస్తకాలు!

**త**నికెళ్ల భరణి గారు, మన బ్నిం గారు, విడివిడిగా అందించిన రెండు బుజ్జి పుస్తకాలు... మన బ్నిం పుట్టిన రోజున అక్షజ్ఞ పబ్లికేషన్స్ వారు ప్రచురించి, రవీంద్రభారతి సమావేశ మందిరంలో ఆవిష్కరించారు.

యువకళావాహిని, సారిపల్లి కొండలరావు ఫౌండేషన్ నిర్వహించిన ఈ సభలో విడుదలైన ఆ పుస్తకానికి రివ్యూ ఎవరిచేత రాయిద్దామా... అని అనుకుంటూ ఉండగా... డిఫరెంట్‌గా గ్రంథకర్తలే తమ పుస్తకాలు తామే సమీక్ష చేసుకోవటం పత్రికా చరిత్రలోనే అపురూప ఘట్టంగా ఉంటుందని భావించి వారిని అడిగాను. ఇద్దరు మొహమాట పడినా లక్కీగా నా లాజిక్‌కి ముచ్చటపడి... సరే చెప్తా రాసుకో అన్నారు భరణి గారు!

**భరణి గారి ఆంతర్యం ఇది...**

"తెలుగు భాష గొప్పతనం తెలియడానికి ఒకనాడు... అల్లసాని పెద్దన వారి ఉత్పల మాలిక... ఎలాంటిదో శ్రీ శ్రీ గారి 'మహాప్రస్థానం' లో కవితా ఓ కవితా అలాంటిదే అని నేను నమ్ముతున్నాను. ఈ 'కవితా! ఓ కవితా!' పుస్తకానికి... 'మరో యోగ్యతా పత్రం' లో బ్నిం చెప్పినట్టు శ్రీ శ్రీ గారి ఎజెండా– నాకు ఈ కవిత భావావేశాన్ని ... భాషాభినివేశాన్ని పెంచింది. ఒక్కసారి చదువుతుంటే రోమాంచితమై కొత్త కొత్త భావనలు స్ఫురించాయి. ఎన్నిసార్లు స్మరిస్తున్నా, పఠిస్తున్నా, నాలో నేను జపిస్తున్నా... కలవరిస్తున్నా... ఎన్నెన్నో భావాలు ప్రజ్వలిస్తున్నాయి... అందుకే నాకు నేను అప్ప చెప్పుకుంటూ నా అనుభూతుల్ని వాక్చిత్రంగా వినిపిస్తూ ...ఎన్ని కాపీలు అయినా ప్రచురిస్తూ... నా తెలుగు జాతికి నా కలంతో, గళంతో అందిస్తూ... దీనిని నేటి, రేపటి యువతరంతో నోరారా పలికించాలని నా ఆశ ఆశయం! తెలుగు భాషలో ఉన్న వాడిని వేడిని ఈ కవితలో సందర్శించి నలుగురికి ఇలా పంచుతున్నా!"

✦ ✦ ✦

**ఇంక బ్నిం గారు రాసి పంపిన వాక్యాలు...**

నేను అతి వినమ్రంగా సిగ్గు పడుతున్నా... అందుకు నిజానికి మూడు కారణాలు ఉన్నాయి. 1981లో వేసిన బాపు గారి వేసిన ఈ చిత్రాలు 2001లో నాకు చేరినా... ఈ 'మహా ప్రస్థానం' బొమ్మలు 2021 దాకా అందించనందుకు...ఇప్పటికైనా నా గురు ఋణం తీర్చుకున్నందుకు.... అందుకు కారణం అయినందుకు 'అక్షజ్ఞ పబ్లికేషన్సు వారికి థాంక్స్ చెప్పుకుంటూన్నా!"

**ప్రతులకు–**8341450673 ఫోన్ నెంబరుకు సంప్రదించండి! **–రాము.పి**













ప్రముఖ హాస్యరచయిత

# గంగాధర్ వడ్లమన్నాటి ఫన్ ప్రశ్నలకు-
# సుదర్శనమ్ పంచ్ సమాధానాలు

Cartoons: Samgram



✦ ఒక సినిమాలో మీకు, కథానాయకుడిగా గానీ, ప్రతినాయకుడిగా గానీ, కమెడియన్‌గా గానీ అవకాశం వస్తే, మీరు ఏ పాత్ర అంగీకరిస్తారు?

**అవకాశాలు ఇచ్చేవాళ్ళు ఆప్షన్లు ఇవ్వరు... ఇలా ఆప్షన్లు ఇచ్చేవాళ్ళు అవకాశవాదులు అయ్యుంటారు!**



✦ పోయిన ఓ మనిషిని తిరిగి భూమ్మీదకి తీసుకువచ్చే మంత్రశక్తి మీకు వస్తే, ఎవరిని తిరిగి భూమ్మీదకి సజీవంగా తీసుకువస్తారు...ఎందుకని?

**మంత్రశక్తితో ఇతరులకి హాని చేసే ఉద్దేశం నాకు లేదు!!**



✦ జీవితం, ఫలానా సినిమాలా కలర్‌ఫుల్‌గా ఉంటే ఎంత బాగుండు... అనిపించిన సినిమా ఏదైనా ఉందా?

**జీవితం ఎప్పుడూ బ్లాక్ & వైటే... కలలే కలర్‌ఫుల్!**

✦ మీరు హఠాత్తుగా అంతరిక్షంలోకి వెళ్ళాల్సి వస్తే... భూమి మీద మీరు చేసే చివరి పని చెప్పండి?

**అప్పటికే ఆల్రెడీ అక్కడికి హఠాత్తుగా వెళ్ళిన మీలాంటివాళ్ళ సలహా తీసుకునే చేస్తాలెండి... ఏ పనైనా!**






✦ మీకు బలంగా మారిన బలహీనత ఏదైనా ఉందా?

**అది బలహీనత అని మర్చిపోయేంత బలంగా మారింది...!**

**ఇంకేం చెప్తాను? గుర్తులేదు!**



✦ మీకు లోపల భయమైనా, బయటికి ధైర్యంగా చేసిన పని ఏమైనా ఉందా?

**ఉంది!... కానీ అదేమిటో చెప్పమని మీరు అడగలేదుగా!!**



✦ సంసారికి విరక్తి వస్తే సన్యసిస్తాడు... సన్యాసం కూడా విసుగనిపిస్తే, అతను ఏం చేయాలి?

**సన్యాసుల్లో కలవాలి! ఇంతకీ మీరు ఏ స్టేజి?**



✦ రాత్రి నిద్రలో పగటికల కనాలంటే ఏం చేయాలి?

**అదే 'పగలు' అని కలగనాలి!**

✦ ఇతరుల నుండి మిమ్మల్ని వేరు చేసి చూపేది ఏవిటి?

**మీరు ఉందనుకుంటున్న మీకు లేనిది... నేను లేదనుకుంటున్న నాకున్నది!**



✦ మీరు ఒకవేళ కథ రాస్తే ఎలాంటి కథ రాస్తారు?


**నవ్వి'పోయే' హర్రర్ కథ రాస్తాను...! భయపడి 'చచ్చే' హ్యూమర్ కథ రాస్తాను...!**



✦ మీరు ఓ రోజు మాయమైపోగలిగితే, రహస్యంగా ఎక్కడికి వెళ్ళాలనుకుంటారు?


**మీరు మాయమవకుండానే... రహస్యంగా వెళ్ళొచ్చిన ఆ చోటుకే!!**





✦ ప్రశ్న వేయకుండానే జవాబు ఇమ్మనేది ఏమిటి?

**భార్య!!**



✦ దొంగలని తరలించే వ్యానులకి కూడా ఎమర్జెన్సీ తలుపులు కానీ కిటికీలు కానీ ఉంటే...?

**నో ఛాన్స్... అలాంటి ఆశలు పెట్టుకోకండి... బెటర్ గివ్ అప్!**




✦ అత్యాశపరులు, ఎలాంటి ఉద్యోగాలు చేయాలనుకుంటారు?

**ఏం?... మీ ఉద్యోగానికి పోటీ వస్తారనా?**



✦ మనుషులకి ఉండాల్సింది, ఉండకూడనిది ఏవిటంటారు?

**ఉండాల్సింది గుండు... ఉండకూడనిది జుట్టు!! బెస్టాఫ్ లక్!**



# హత్య పోకడ

బి.వి.డి. ప్రసాదరావు, 9618236937

**"నేను హత్య చేశాను!" అని చెప్పాడు గుంతకలు.**

**తెములుకోలేకపోతున్నాడు యస్ఐ.**

**అప్పటికే ఆయన వచ్చిన గుంతకలుని చూసి గతుక్కుకి గుటుక్కున గురయ్యి పోయాడు.**

**నిజమే గుంతకలు వాలకం చాలా ఘోరంగా ఉంది. అతడి బట్టలు, ఒళ్లు చిమ్మిన రక్తంతో చాలా గుబులు పరుస్తున్నాయి. అతడి కళ్లు ఎర్రగా ఉన్నాయి.... అతడి చేతిలో చిన్న ఇనుప ఊచ.... దానికి రక్తం.**

ఇది వచ్చినప్పటి గుంతకలు అవతారం.

యస్ఐ తేరుకుంటుండగానే ఆయన ఫోన్ రింగయ్యింది.

అప్పటికే అక్కడ చేరి ఉన్న కానిస్టేబుల్స్‌తో–

"ఆ ఆయుధాన్ని... వీడ్ని స్వాధీన పర్చుకోండి!" అని చెప్పి ఆ ఫోన్‌కాల్‌కి అటెండయ్యాడు యస్ఐ.

కానిస్టేబుల్స్ అప్పగించిన పనిని చేపట్టారు.

మొబైల్ ఫోన్‌ని చెవికి నొక్కి పెట్టుకొని–

"ఆఁ! చెప్పు మాణిక్యం!" అన్నాడు యస్ఐ సాధ్యమైనంత సౌమ్యంగా.

"ఎంతసేపు... ఆఁ! రింగ్ కట్ కాబోతున్నంత వరకు ఏం చేస్తున్నారు?" అంది... భర్తచే మాత్రమే మాణిక్యం అని పిలవబడే యస్ఐ భార్య కాంతం, రుసరుసలాడుతూ.


"సారీ మాణిక్యం!" అని, "సడన్ గా వచ్చిన ఓ కేస్ చిరాకులో ఉన్నాను... ఆఁ చెప్పు!" అన్నాడు యస్ఐ అతి నెమ్మదిగా.

"కుల్ఫీ కనిపించడం లేదు!" చెప్పింది అటు నుండి కాంతం.

అదిరాడు యస్ఐ!

"ఏమిటీ మన కుల్ఫీ అగుపించడం లేదా?" అన్నాడు గాభరాగా.

"మన కాదు. నా కుల్ఫీ!"అరిచింది కాంతం.




"ఆఁ... ఆఁ...అవునవును. నీ కుల్ఫీ... నీ కుల్ఫీయే!" అని... "ఎప్పట్నుండి?" అని అడగగలిగాడు యస్ఐ.

"నేను స్నానంకి వెళ్తున్నప్పుడు ఉంది. ఇదిగో నేను తిరిగి వచ్చి చూసే సరికి లేదు!" చెప్పింది కాంతం ఆయాసంగా.

"అంటే సుమారుగా గంట నుండి..." అని అంటున్న యస్ఐ కి అడ్డుపడి–

"అంటే... అంటే నేను గంట వరకు స్నానమాడ్తానా? ఆఁ! అవును మరి మీరు తెచ్చిపెట్టిన సుగంధాలతో గులాబీ రేకులతో స్నానమాడడానికి నాకు గంట ఏం... గంటలే పడతాయి. ఆఁ!!" అంటు అరుస్తుంది కాంతం తన గంగాళం లాంటి ఒళ్లుని అటు ఇటు ఊగిస్తూ.

"అయ్యో! మాణిక్యం! మాణిక్యం!!..." అని గాభారా పడిపోతూ...

"నా మాట అది కాదు! అలా కాదు... మన కుల్... కాదు.. కాదు... నీ కుల్ఫీ అగుపించడం సుమారు గంట క్రితం నుండి లేదని అనుకుంటూ అలా అనేశాను... అంతంతే!" అన్నాడు యస్ఐ అస్తవ్యస్తంగా.

"మాటలాపి కానిస్టేబుల్స్‌ని వెంటేసుకొని ఇంటికి వెంటనే తగలడండి. నా కుల్ఫీని వెతికి తెండి!" అంటూ ఆ ఫోన్‌కాల్‌ని పుటుక్కున కట్ చేసేసింది కాంతం.

ఉసూరుమన్నాడు యస్ఐ.

అప్పటికే తమకి చెప్పింది చేసి ఆ పోలీసాఫీసర్ చుట్టూ చేరి ఉన్నారు ఆ కానిస్టేబుల్స్.

"నేను వెనకే వస్తాను... ముందు ఇద్దరు మా ఇంటికి వెళ్లండి!... అమ్మగారు చెప్పింది చేపట్టండి!" అని గోలగోలగా అనేసి మిగిలిన ఒక్క కానిస్టేబుల్‌తో– "వాడెక్కడ?" అన్నాడు యస్ఐ విసురుగా.


ఇద్దరు కానిస్టేబుల్స్ యస్ఐ చెప్పిన పనిలోకి పరుగులు తీశారు. పక్క సందు మలుపులోనే పోలీసాఫీసర్స్ క్వార్టర్స్.

గుంతకలు ఓ పక్కగా నిల్చుని ఉన్నాడు.

అతడి చేతిలో ఇనుప ఊచ లేదు.

గట్టిగా ఊపిరి పీల్చుకొని–"చెప్పు!" అన్నాడు యస్ఐ గుంతకలుని గుర్రుగా చూస్తూ.

"ఏటి చెప్పాలి?" అన్నాడు గుంతకలు తన




తలని చిత్రంగా గోక్కుంటూ.

ఒళ్లు మండింది యస్ఐకి.

"నువ్వు చేసిన ఘనకార్యాన్ని చెప్పు!" అన్నాడు రోషంగా.

"చెప్పాగా! హత్య చేశాను!!" అన్నాడు గుంతకల్లు విచిత్రంగా.

"అరే... సరిగ్గా చెప్పు! ఎవర్ని చంపావు? ఎప్పుడు చంపావు?" అడిగాడు యస్ఐ కోపంగా.

గుంతకలు బెదర లేదు. పైగా నవ్వేడు.

యస్ఐ పట్టు కోల్పోయాడు.

టేబుల్ మీది లాఠీని అందుకుంటూనే విసురుగా కుర్చీలోంచి లేచాడు.

అప్పుడే-సిఐ అక్కడకి వచ్చాడు.

"ఏమిటి అరుస్తున్నావ్?" అని అడిగాడు యస్ఐ ని చూస్తూ.

సిఐ తల తిప్పి గుంతకలుని చూశాడు.

"వీడు హత్య చేసి లొంగిపోయాడు!" అని చెప్తున్న యస్ఐ మాటకి అడ్డుపడి...

"ఏమిటీ... వీడు... హత్య చేశాడా?... వీడొక పిచ్చోడు కదా!" అన్నాడు సిఐ మామూలుగా.

యస్ఐ తికమక పడుతున్నాడు.

"ఏమో సార్! వీడు, వీడు రావడమే హత్య చేసి వచ్చినట్టే ఉన్నాడు... పైగా వీడి చేతిలో రక్తంతో ఒక ఆయుధం కూడా ఉంది!" చెప్పాడు తడ బడుతూనే.

"అవునా! వీడు వెధవ... ఈ మారు ఏ కుక్క వీడి నీచంకి..." అనంటున్న సిఐతో- "అంటే... అంటే... ఏమిటి సార్ మీరు అంటుంది?" అనడిగాడు యస్ఐ బెంబేలుగా.

"వీడికి కుక్కలంటే కోపం!... వీడిని ఎప్పుడో ఏదో కుక్క కరిచిందట. దాంతోనే వీడు క్రమేపీ పిచ్చోడయ్యి పోయాడట. అలా ఇప్పుడు ఏ కుక్క వీడి కోపానికి గురయ్యి పోయిందో? చిత్రమేమిటంటే వీడు కుక్క పై దాడి చేసిన ప్రతిసారి అదేదో ఘనకార్యంగా భావించి తను హత్య చేసానని దగ్గరున్న పోలీస్ స్టేషన్‌కి వచ్చి ఇబ్బంది పెడతాడు. జోన్ 2 పరిధిలో, జోన్5 పరిధిలో నేను జాబ్ చేస్తున్నప్పుడు వీడు నాకు తారసపడ్డాడు." అని వెంటనే-

"పిచ్చోడు!... వీడి చేష్టని ఖండించినా వీడికి అర్థం కావడం లేదు. దండించినా వీడికి పట్టడం లేదు. ప్చ్." అని చెప్పాడు సిఐ.


యస్ఐ మాత్రం అప్పటికే నోరు తెరిచి ప్రతిమలా ఉండిపోయాడు.

సిఐ- "ఈ జోన్ వరకు వీడు వచ్చాడా?" అని, "పరిశోధన చేయ్ నీకే వీడి హత్య పోకడ తెలుస్తుంది" అననేసి తన సీట్ వైపు కదిలాడు.

**ఫన్ కార్నర్**

**ఈజిప్ట్ మమ్మీకి పిల్లలు భయపడితే...**
**ఇండియన్ మమ్మీకి డాడీలు భయపడతారు.**




యస్ఐ ఒళ్లు చెమటలతో తడయ్యి పోతుండగా... 'సిఐ చెప్పినట్టే ఐతే వీడు దాడి చేసింది... లేదా చంపేసింది... కుల్... కుల్ఫీని కాదు కాదా?! అమ్మో! భగవంతుడా!! అలా కానీయకుండా కాపాడు. లేదంటే కోరి, పోరి పెద్ద మొత్తం హెచ్చింప చేసిమరీ కొనిపించుకున్న తన కుల్ఫీ చావుని మాణిక్యం భరించ లేదు. దాంతో నన్ను తప్పక వేపుకు తినేస్తుంది. తథ్యం...ఖాయం... బాబోయ్!!!' అనుకుంటూ వణికి పోతున్నాడు.

అంతలోనే వెళ్లిన ఇద్దరు కానిస్టేబుల్స్‌లో ఒకడు తిరిగి వచ్చాడు.

అతడిని చూసి మరింత బెంబేలయ్యాడు యస్ఐ.

'రెండోవాడు ఏడి' అనుకున్నాడు.

"ఏమైంది???" అన్నాడు ఎలాగో.

"సార్! మేడమ్ గారు చూసుకోలేదు. మీ కుక్క పిల్ల సోఫా కిందకి దూరి బబ్బుంది. సోఫా కింది వెతికితే గుర్రుమంటూ బయటికి వచ్చింది. వస్తూనే మేడమ్ గారి చంక చక్కా ఎక్కేసింది." అని చెప్పాడు.

యస్ఐ గాలి పోయిన బెలూన్‌లా చప్పబడ్డాడు.

అంతలోనే...

"మన స్టేషన్ దగ్గరలో ఓ కుక్క పిల్ల గాయంతో పడి ఉంది సార్! పాపం!!" అని చెప్పుతున్న ఆ కానిస్టేబుల్‌కి అడ్డుపడి...

"ఏటేటేటి...??? ఎలెలెలా???" అంటూ తికమకయ్యాడు యస్ఐ.

"మరే సార్! మేము మీ క్వార్టర్‌కి వెళ్లే సొదలో వెళ్తున్నప్పుడు చూసుకోలేదు. తిరిగి వస్తుండగా చూశాం. ఓ కుక్క పిల్ల దారి పక్కన మూలుగుతూ గిలగిలా కొట్టుకుంటుంది... దానిని ఎవరో గాయపర్చినట్టుంది. పాపం!" అని...

"నాతో వచ్చిన కానిస్టేబుల్ దానికి సపర్య చేస్తున్నాడు!..." అని ఆ కానిస్టేబుల్ చెప్పాడు బెదురు బెదురుగా.


యస్ఐ గమ్మున గుంతకలు వంక తిరిగి,

"నువ్వు నువ్వు హత్య చేసింది కుక్కనా?!" అన్నాడు కోపంగా.

గుంతకలు, "కుక్క కాదు! ముదనష్టపుది!!" అన్నాడు గోలగా.

అంతే!

ఇందాక గుంతకలుని ఉద్దేశించి తనతో సిఐ– 'పరిశోధన చేయ్! నీకే వీడి హత్య పోకడ తెలుస్తుంది!' అన్న మాటలు తన తలపులోకి దూరి చక్కెర్లు కొడుతుండగా యస్ఐ నిలబడ లేక, చతికిలి పడిపోయాడు అమాంతంగా.



# తర్కారావు కథలు



గంగాధర్ వడ్లమన్నాటి-9908445969

## హండ్రెడ్ పర్సెంట్ ఫ్రీ

**తర్కారావు ప్రింటింగు ప్రెస్సు ఓనరు. జీతం పెంచమని అతని కింద పనిచేసే సుబ్బారావు ఎప్పుడొచ్చినా... అతనికి ఓ కథ చెప్పి... దాని ముగింపు చెప్తే జీతం పెంచుతానంటుంటాడు. ఇప్పుడు కూడా ఓ కథ చెప్పడం ప్రారంభించడంతో... సుబ్బారావు వినసాగాడు-**

**త**ర్కారావ్ కొంచెం గొంతు సవరించుకుని, "శేఖరం రిటైర్ కావడంతో, విహార యాత్రకి అతని శ్రీమతితో కలిసి, అమెరికా వెళ్ళాడు. అయితే, ఊరు కాని ఊరు అనీ కాస్త జాగ్రత్తగా ఉండాలనీ చెప్తుందామె.

ఆమె మాటలకి శేఖరం అసహనంగా చూస్తూ పళ్ళు కొరికేసాడు.

తర్వాత ఇద్దరూ లాస్ ఏంజిల్స్‌లో ఒక మాల్ లో షాపింగ్ చేస్తుండగా... ఒక రెస్టారెంట్ లో బోర్డు చూసి ఆశ్చర్యపోయి... తన భార్యని కూడా చూడమంటాడు.

ఆమె కూడా ఆ బోర్డు చూసి ఆశ్చర్యపోతుంది.

ఇంతకీ ఆ బోర్డుపై ఉన్నదేవిటంటే... 'బిలో లిస్టెడ్ ఐటమ్స్ ఆర్ హండ్రెడ్ పర్సంట్ ఫ్రీ బిఫోర్ టూ పియం' అని ఉంది. అయితే ఎందు కైనా మంచిదని అప్పుడే తినేసి పోతున్న ఒకామెని ఆపి... 'ఆ లిస్టులో ఉన్నవి నిజంగా మధ్యాహ్నం రెండు లోపు పూర్తిగా ఫ్రీనా?' అంటూ అడిగాడు ఆసక్తిగా.

ఆ మాటలకామె, ఆ లిస్ట్‌లో ఉన్నవి ఫ్రీ అనీ... వాటికి ఒక్క డాలర్ కూడా చెల్లించ నక్కర్లేదని ఆమె చెప్తుండగానే అడ్డుపడి, థ్యాంక్స్ చెప్పేసి ఆ లిస్టులో ఉన్నవి మాత్రమే ఆర్డర్ చేసాడు.

ఇదే బోర్డు ఇండియాలో పెడితే, దుంపలు మొలిచినట్టు, జనం గుంపులుగా ఎగబడ తారంది శేఖరం భార్య.



ఔనన్నట్టు తలూపాడు శేఖరం.

ఇద్దరూ శుభ్రంగా తినేసాక, అక్కడున్న సర్వర్ డెబ్బై డాలర్లకి బిల్లు ఇచ్చాడు.

అది చూస్తూనే శేఖరం దంపతుల ముఖాలు మాడిపోయాయి. ఎవరో ఇద్దర్నీ ఒకేసారి కళ్ళు మూసి జెల్ల కొట్టినట్టు, ఒకరి మొహాలు ఒకరు కళ్ళు పెద్దవి చేసుకుని... చిత్రంగా చూసు కున్నారు.

ఇప్పుడు చెప్పు... అక్కడ ఫ్రీ అనేకదా రాసుంది. పైగా కనుక్కుని మరీ ఆ ఐటెమ్స్ మాత్రమే ఆర్డర్ చేసాడు కూడా. అయినా బిల్ ఎందుకు వేసినట్టు?" అడిగాడు తర్కారావ్.

"చాలా సింపుల్ సార్!..." అని కాసేపు ఆలోచించి...

"వినేప్పుడు తేలిగ్గా ఉన్నా చెప్పడానికి కష్టం అనిపిస్తోంది సార్!" అంటూ తెల్ల మొహం వేసాడు సుబ్బారావ్.

"జరిగిందేవిటంటే... శేఖరం ఉండబట్టలేక, కాస్త అసహనంగా ఆ లిస్టులోవి పూర్తి ఉచితం అని బోర్డు పెట్టి చచ్చారు కదా అని అతనిపై అరిచాడు. దానికి ఆ సర్వరు కాస్త నిదానంగా, ఆ ఫుడ్ ఫ్రీ అనీ, దానికి ఒక్క డాలర్ కూడా వేయలేదనీ. కానీ తినడానికి గాను వాడిన డిస్పోజిబుల్ ప్లేట్లూ, తర్వాత తాగిన మినరల్ వాటర్, ఆ బర్గర్, హాట్‌డాగ్, పిజ్జాల్లో వేసు కున్న చిల్లీ సాస్, టమాటా సాస్‌కీ, మరియూ సర్వీసింగ్ చార్జీలు మాత్రమే వేసావనీ, కావా లంటే టెర్మ్స్ అండ్ కండీషన్స్ అప్లయ్ అని కూడా వ్రాసామని చెప్పాడు సర్వర్.

దాంతో మళ్ళీ... ఎవరో ఇద్దర్నీ ఒకేసారి ముద్దు పెట్టుకుంటాం అని దగ్గరకొచ్చి, చాచి మూతిమీద గుద్దినట్టు ఒకర్ని ఒకరు చాలా ఇబ్బందిగా చూసుకున్నారు శేఖరం దంప తులు.

తర్వాత శేఖరం, కళ్ళు నులుముకుని,ఎక్కడా టెర్మ్స్ అండ్ కండీషన్స్ అని కళ్ళజోడు సరి చేసుకుని ఆ ఫ్రీ బోర్డు వంక చూసాడు.

ఫ్రీ పక్కన చిన్న నక్షత్రం గుర్తు, దానికింద చీమతలకాయంత అక్షరాలేవో ఉన్నాయి... బహుశా అవే టెర్మ్స్ అండ్ కండీషన్స్ అప్లయ్ అయిఉండొచ్చు అని మొహం వేలాడేసుకుని బిల్లు చెల్లించి, ఇండియాలోనే నయం అని అతని శ్రీమతితో చెప్తూ అక్కడ్నుండి బయట పడ్డాడు. అదీ అసలు సంగతి. నువ్వు కనీసం దగ్గరగా కూడా చెప్పలేకపోయావు. కనుక... ఈ సారి కూడా నీ జీతం పెంచడం జరగదు!" అని తర్కారావ్ చెప్పడంతో...

"మీ తర్కం మీదే కానీ, నా తరపు అర్థం చేసుకోరు కదా" అనుకుంటూ,అక్కడినుండి కదిలాడు సుబ్బారావు.


# మాటల్లేవ్! నవ్వులే!!


మన కార్టూనిస్టులు క్యాప్షన్‌లెస్ కార్టూన్లలో కూడా సిద్ధహస్తులు కావాలనే ఉద్దేశంతో ప్రతినెలా 6 క్యాప్షన్‌లెస్ కార్టూన్లకు 200 రూపాయలు చొప్పున బహుమతులు! ఇది పోటీ కాదు! ప్రోత్సాహకం మాత్రమే!!





**శ్రీ తోట జగన్నాథరావు, సరోజినీ స్మారకంగా, కార్టూనిస్టు శ్రీ టి.ఆర్.బాబు 3 కార్టూన్లకు & శ్రీ నాగిశెట్టి 3 కార్టూన్లకు ఈ బహుమతులు ఇస్తున్నారు.**


## బహుమతి పొందిన కార్టూన్‌లు























SARMA



LIFT



WEIGHT LIFTING COMPETITION


CABLE WORK IN PROGRESS


Nath...




PARK
స్వాతికృష్ణ


Sitaram...



# టైమ్ పాస్

బలభద్రపాత్రుని ఉదయ శంకర్, 9494536524

**ఆదివారం, సోమవారం అని లేకుండా రోజుకు పన్నెండు గంటలు పని చేసి, రిటైరైన బ్యాంకు ఆఫీసర్ పరమేశానికి కొత్త జీవితం పిచ్చ బోరుగా ఉంది. పైగా భార్య పంకజాక్షి కూడా బ్యాంకు ఉద్యోగి కావటం, కొడుకు, కూతురు పెళ్ళిళ్ళయి ఎక్కడో ఉండటంతో తానొక్కడే బేవార్సుగా ఉన్నట్లు అనిపించింది.**

రిటైరైన రెండో రోజే పరమేశానికి ఒక పీడకల వచ్చింది. ఇంటి పని, బ్యాంకు పనులతో సతమతమవుతున్న పంకజం తన మీద ప్రేమ ఒలకపోసి–

"ఏమండీ! సాయంత్రం నేను వచ్చేసరికి ఆలస్యం కావచ్చు. కాస్త వంట చేసి పెట్టరూ!" అని అడిగినట్లు, తను ఆనందంగా ఒప్పుకున్నాక... మెల్ల మెల్లగా పనిమనిషిని కూడా మానిపించి... ఇంటెడు చాకిరీ తన చేత చేయించినట్లు కలగన్నాడు.

అమ్మో! అది బ్యాంకులో చేసే గొడ్డు చాకిరీ కన్నా ఘోరం... అలా జరిగే లోపే ఏదోక వ్యాపకం చూసుకోవాలి అని గట్టిగా అనుకున్నాడు.

పొద్దున్నే మార్నింగ్ వాక్ చేస్తుంటే గంగాధరం పలకరించాడు.

గంగాధరం, పరమేశం చిన్న నాటి స్నేహితులు. చాలా రోజుల తర్వాత ఓ ఆపద్బాంధవుడు దొరికినందుకు సంతోషించిన పరమేశం, అతడికి తన మనసులో మాట చెప్పాడు.

గంగాధరం నాటకాల రాయుడు... ఏదో నాటక సమాజం స్థాపించి తన బృందంతో ఊరూరా తిరిగి నాటకాలు వేస్తుంటాడు.

అతడు స్నేహితుడి భుజం తట్టి– "మా నాటక సమాజంలో చేరవోయ్! కావలసినంత కాలక్షేపము, కళాసేవానూ..." అన్నాడు.

పరమేశం భయపడుతూ– "నువ్వంటే నటుడివిరా గంగా!... నాకు నటనేం వచ్చు? నా బొంద. ప్రేక్షకులు టమాటాలు, కోడిగుడ్లతో సత్కరిస్తారు!" అన్నాడు బట్టతల తడుముకుంటూ.

గంగా నచ్చజెపుతూ– "ఊరికే కంగారు పడకురా! నటించటం వస్తే భయపడాలి! ఏ పాత్రకు ఎలాంటి ఎక్స్‌ప్రెషన్సు ఇవ్వాలో ఆలోచించుకోవాలి. అదే నటించటం రాకపోతే ఏ సమస్యా ఉండదు. అన్ని పాత్రలకూ పాత రేసి... రంగస్థలం మీద మనదైన పాత్ర పోషిస్తాం!" అన్నాడు.

మిత్రుడి గీతోపదేశంతో పరమేశం పరవశుడై తలూపి– "కానీ కొంత కాలం... అంటే నేను నటుడిగా స్థిరపడేవరకు ఈ విషయం ఎవరికీ చెప్పవద్దు! ఒకవేళ నటుడిగా ఫైలైనా పరువు పోకుండా ఉంటుంది!" అన్నాడు.

గంగాధరం తల ఊపి– "ఇకనుంచి నువు బ్యాంకు ఆఫీసర్లా ఏబ్రాసీగా, దీనంగా ఉండకుండా, కాస్త హుషారుగా, అందంగా కనపడాలి. జుట్టుకి కాస్త రంగు వేసుకో. ముఖం మీద ముడతలు పోవటానికి స్కిన్ టోనర్ రోజూ రాస్తూ ఉండు..." అని ముఖ్యమైన జాగ్రత్తలు చెప్పాడు.

పరమేశం బజారుకెళ్లి ఖరీదైన హెయిర్ డై, వంటికి రాసుకునే రకరకాల క్రీములు తెచ్చి, ఆరగారగా రాయసాగాడు.

రోజూ వాకింగ్‌కి వెళ్ళటంతో సరిపెట్టకుండా ఇంట్లో వర్కవుట్లు కూడా చేస్తున్నాడు.

అతడి హడావిడి చూసి పంకజాక్షి విస్తుపోయింది.

"ఏం మహానుభావా! రిటైరైన తర్వాత ఏమిటీ విన్యాసాలూ? అసలేంటి సంగతి?..." అంది నవ్వుతూ.

పరమేశం తత్తరపడుతూ–


"అబ్బే! ఏం లేదు పంకజం. ఉత్తినే... టైమ్ పాస్ కోసం... అసలు ఈ వయసులోనే కదా ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలి!" అన్నాడు.

అతను తెచ్చిన క్రీములు, హెయిర్ డై చూపించి– "ఆరోగ్యం సంగతి సరే ప్రాణేశ్వరా! ఈ దసరా వేషాల మాటేమిటీ అని!" అంటూ నిలదీసింది.

అతడు ఏడవలేక నవ్వుతూ–

"హ్హి...హ్హి...హ్హి అదా!? అదీ చర్మానికి మంచిదని ఎవరో అంటేనూ..." అన్నాడు.

సర్వీసులో ఉండగా ఎప్పుడూ ఏదో కోల్పోయిన వాడిలాగా దిగాలుగా, నిర్వికారంగా ఉండే పరమేశం, రిటైరైన తర్వాత చలాకీగా,





షోకిల్లారాయుడిలా మారటం చూసి ఆశ్చర్యపోయింది పంకజం.

ఈ మధ్య రాత్రుళ్లు నిద్రలో నవ్వుకుంటున్నాడు. అప్పుడప్పుడు– "గంగా! నువ్వు నాకు కొత్త జీవితాన్ని ఇచ్చావు. ఎడారి లాంటి నా జీవితంలోకి ఒయాసిస్సులా వచ్చావు!" అంటూ కలవరిస్తున్నాడు.

ఒక్కోసారి నాటకంలో డైలాగుల్ని కలవరించటం ఆమెను మరీ కలవరపెడుతుంది.

"ఇది ఇల్లు కాదు... నరకం! నీలాంటి పిశాచితో కాపురం చేయటం నా వల్ల కాదు!" అంటున్నాడు. మరోసారి నిద్రలోనే– "ప్రియా! ఎలాగోలా నా గయ్యాళి పెళ్ళాన్ని వదిలించుకుంటాను. ఇక మనకు ఏ అడ్డూ ఉండదు!" అనటంతో ఆమె వణికిపోయింది.

పంకజం తలపట్టుకొని– "ఈ వయసులో ఈయనకి ఈ పాడు బుద్ధులేంటి దేవుడో!?" అని కొంగు నోట్లో దోపుకుంది.

ఆమెలో అనుమాన బీజం మొలకెత్తింది. తనలో తానే మథన పడుతున్న పంకజాక్షిని చూసి ఆమె కొలీగ్ కోమలి అడిగింది విషయం చెప్పమని.

పంకజం కన్నీటిని ఆపుకుంటూ మనసులో ఉన్న అనుమానాన్ని ఆమె ముందు వెళ్ళగక్కింది.

కోమలి సాలోచనగా–

"నువ్వు అనుమానించటంలో తప్పు లేదు. అయినా మీ దాంపత్యం బాగానే ఉందిగా! మరి ఆయనకి ఈ చిలక్కొట్టుళ్ళెందుకటా?" అంటూ దీర్ఘం తీసింది.

పంకజం నుదురు మీద కొట్టుకుని– "నా బొంద దాంపత్యం. ఇద్దరం అలిసిపోయి ఇంటికొచ్చి ఇంత గతికి ముడుచుకుని పడుకోవటమేగా! మేం ప్రేమగా మాట్లాడుకొని ఎన్నేళ్ళయిందో!" అని వాపోయింది.

కోమలి తలాడిస్తూ– "అదీ సంగతి! ఆయనకి రిటైరయ్యాక తీరిక ఎక్కువైంది. ఉప్పు, కారం తినే శరీరం ఊరుకుంటుందా? నువ్వేమో ఇంకా సర్వీసులోనే ఉన్నావు కనుక ఆయనకి 'సర్వీస్' చేయలేకపోతున్నావు. నువ్వు ఇవ్వలేని 'సర్వీసు' ఆయన బయట చూసుకుంటున్నాడు" అని తేల్చేసింది.

పంకజం గుండె గుభేలుమంది.

"అంతేనంటావా?... సర్వీసులో ఉండగా

## ఫన్ కార్నర్

**'మందు తాగే వారు పెళ్లికి రాకండి' అని శుభలేఖలో రాయించాడు వధువు తండ్రి. పెళ్లికొడుకు పెళ్లికి రాలేదు.**

ఎప్పుడూ మన్ను తిన్న పాములా పడుండే మనిషికి ఇప్పుడు అంత 'సర్వీసు' అవసరమా? అర్జంటుగా దీనికి ఏదో ఒక పరిష్కారం చూడవే... లేకపోతే నాకున్న ఒక్కగానొక్క మొగుడు నాకు కాకుండా పోతాడు! ఈ వయసులో మళ్ళీ పెళ్ళి కూడా కాదు!" అంది ముక్కు చీదుకుంటూ.

కోమలి తను టీవీ సీరియళ్ళలో చూసిన సన్నివేశాలను గుర్తుకు తెచ్చుకుని– "నేను చెప్పినట్లు చెయ్యి! గురుడు చిలక్కొట్టుళ్ళు మాని, ఈ చిలక మీదే వాలుతాడు!" అంది.

"ఇంతకీ ఏం చెయ్యాలో చెప్పి చావు!" అని స్నేహితురాలి మీద విసుక్కుంది.

కోమలి పంకజం తలను దగ్గరకు లాక్కొని ఆమె చెవిలో కర్తవ్య బోధ చేసింది.

పంకజం కోమలి నెత్తి మీద చిన్నగా మొట్టి "ఛీ...పోకిరిదానా! ఇదా నువ్విచ్చే సలహా?" అని చిన్నగా నవ్వి...


"సరే! ప్రయత్నించి చూస్తాలే!..." అంది.

✦ ✦ ✦

పంకజం కార్యాచరణ మొదలు పెట్టింది.

పరమేశం తెచ్చుకున్న హెయిర్ డైని – బ్లాక్ అండ్ వైట్‌లో ఉన్న తన జుట్టుకి పట్టించి జడను నల్లత్రాచులా మార్చింది. నడుముకి పట్టిన కొవ్వు వదిలించే బెల్టులు టీవీలో చూసి ఆన్లైన్లో తెప్పించి వాడసాగింది.

పెళ్ళయిన తొలి రోజులు గుర్తు తెచ్చుకుని– "ఏమండీ! ఇవాళ ఈ చీర కట్టుకోనా లేక




చుడిదార్ వేసుకోనా?" అంటూ అడగటమే కాదు... "కొంచెం హెల్ప్ చేయరూ!" అని భర్తని గోముగా అడుగుతూ రెచ్చగొట్టింది.

ఆమె చూపుల్లో కూడా తేడా వచ్చింది.

తనకు పోటీగా తయారవుతున్న భార్యను, ఆమె విచిత్ర విన్యాసాలను చూసి బిత్తర పోయిన పరమేశం– "ఏవిఁటోయ్!... కొత్తగా పెయింటేసిన వింటేజ్ కారులా ఉన్నావు... వీయ్యారెస్ ఇచ్చి నువ్వూ నాటకాలు గట్రా ఏమన్నా వేస్తున్నావా?.." అని వెంటనే నాలు క్కరుచుకున్నాడు.

అదృష్టవశాత్తు ఆమె అతని మాటలు సరిగ్గా వినలేదు.

ఆమె జడతో అతడి మొహం మీద కొట్టి "ఛీ! పోండి!... నేనేం చేసినా మీ కోసమే కదండీ!" అంది గారంగా.

ఆమె లేటు వయసు వయ్యారాలు చూసి పరమేశం గాభరా పడిపోయాడు.

✦ ✦ ✦

పంకజం ఎన్ని పాట్లు పడినా పరమేశం తన తిరుగుళ్ళు మానలేదు.

ఆమె తరచి తరచి అడిగినా అతడు డొంక తిరుగుడు సమాధానాలు చెప్పటంతో, ఆమె అనుమానం బలపడింది.


ఇహ లాభం లేదని తన వేలు విడిచిన తమ్ముడు చలపతికి ఫోన్ చేసి పరమేశం భాగోతం చెప్పి–

"మనవడినెత్తుకొనే వయసులో మీ బావకి ఈ చపలచిత్తం ఏమిట్రా చలపాయ్!? మొన్న నేను కట్టిన రాఖీ సాక్షిగా నువ్వే నా కాపురాన్ని కాపాడాలి!" అని ముక్కు చీదింది.

చలపతి అక్కకి సర్ది చెపుతూ– "ఈ కాలం లో ఇవన్నీ మామూలే అక్కా!... బావ హుషా రుగా ఉన్నందుకు సంతోషించు!" అని మళ్ళీ ఆమె బాధ పడుతుందని... "అయినా నేను ఉన్నాగా... కూపీ లాగి విషయం కనుక్కుం టాలే" అన్నాడు.

ఖర్చుల కింద అక్క దగ్గర ఓ వెయ్యి రూపా యలు నొక్కేసి, చలపతి వెంటనే కార్యరంగం లోకి దూకాడు. పంకజం వాళ్ళ వీధి చివర నున్న కిళ్ళీ కొట్టు దగ్గర కాపు కాశాడు.

పరమేశం బైకు బయటకు తీసి బయల్దేర



## "నచ్చిన పుస్తకం / మంచి పుస్తకం" పై వ్యాస రచన పోటీ

విశాఖ సంస్కృతి మాసపత్రిక , శ్రీ మక్కెన రామసుబ్బయ్య ఫౌండేషన్ సంయుక్తంగా "నచ్చిన పుస్తకం / మంచి పుస్తకం" పై వ్యాస రచన పోటీ నిర్వహిస్తున్నాయి.

**బహుమతులు :**

| | |
|---|---|
| అత్యుత్తమ రచన : | రూ. 3,000 |
| ఉత్తమ రచనలు 7 X1,000 = | రూ. 7,000 |

**వ్యాసాలు పంపడానికి చివరి తేది : 31- 12 - 2021**

**వ్యాసాలు పంపాల్సిన చిరునామా:**

**శిరేల సన్యాసిరావు,** ఎడిటర్,
**విశాఖ సంస్కృతి మాసపత్రిక,**
**ఫ్లాట్ నెం.402, వైష్ణో కీర్తన అపార్ట్‌మెంట్,**
**బొట్టవానిపాలెం, మధురవాడ,**
**విశాఖపట్టణం-530048**
**ఫోన్: +919603076777**

1. రచయితలు తాము పంపించే వ్యాసం తెలుగు వచన సాహిత్యంకు చెందిన ప్రక్రియ ( కథ / కవిత్వం/ నవల / విమర్శ) కు చెందినదై ఉండాలి.
2. మీ రచన తెలుగులో ఉండి , మీకు నచ్చిన పుస్తకం ఎందుకు నచ్చిందో వ్యాసంలో సమగ్రంగా పొందుపరచాలి.
3. మీరు ఎంచుకున్న పుస్తకం 2000 నుండి 2010 మధ్య సంవత్సరాల మధ్య ప్రచురితమై ఉండాలి.
4. పుస్తక ముఖచిత్రం మరియు పుస్తక ప్రచురణ గల వివరాలు గల పేజీని వ్యాసంతో జత చేయాలి.
5. వ్యాసం వ్రాత ప్రతిలో 8 పేజీలు/ డి.టి.పి.లో 5 పేజీలు / 1500 పదాలకు మించరాదు.
6. వ్యాసం తమ స్వంత రచన అని ఎక్కడా ప్రచురింప బడలేదని, కాపీ రైట్ ఉల్లంఘన జరగలేదని హామీ పత్రం జత పరచాలి.
7. వ్యాసం శీర్షిక మాత్రమే రచనలో ఉండాలి. రచయిత పేరు, సెల్ ఫోన్ నెంబర్, ఈమెయిల్ , ఫోన్‌పే / గూగుల్ పే/ అకౌంట్ వివరాలు హామీ పత్రంపై మాత్రమే జత చేయాలి.
8. ఎంపిక కాబడ్డ వ్యాసం పత్రికలో ప్రచురించడానికి లేదా సంకలనంగా తీసుకురావడానికి ఎలాంటి అభ్యంతరం లేదని హామీ పత్రంలో ఖచ్చితంగా పొందుపరచాలి.
9. న్యాయ నిర్ణేతలదే తుది నిర్ణయం. ఎలాంటి ఉత్తరప్రత్యుత్తరాలకు తావులేదు.

గానే వెనుకనే ఫాలో అయ్యాడు.

బైకు అద్దంలో నుంచి బావమరిదిని గమనించిన పరమేశం ఉలిక్కిపడి– "ఏమోయ్!... చలపాయ్! ఎక్కడికి ?" అన్నాడు కంగారుగా.

చలపతి అతి తెలివిగలవాడు. బావగారి ఉలికిపాటును గ్రహించి– "మీ కోసమే బావ గారూ! డబ్బు అవసరం అయింది. ఓ వెయ్యి అప్పు అడుగుదామనీ...." అంటూ నసిగాడు.

అసలే కంగారులో ఉన్న పరమేశం హడావుడిలో రెండు వేల నోటు చేతిలో పెట్టాడు.

అతడు పరమానందభరితుడై– "డబుల్ థాంక్స్ బావగారూ!" అన్నాడు.

అతగాడికి మహదానందంగా ఉంది! అక్కా బావల దగ్గర మూడు వేలు నొక్కేసినందుకు.

పరమేశానికి మాత్రం అనుమాన పిశాచి పట్టుకుంది.

ఈ చలపాయ్‌గాడిని పంకజంగానీ పంపించలేదు కదా! ఎందుకైనా మంచిదని బండిని సాయిబాబా గుడి ప్రక్కన పెట్టి... గుళ్ళోకి నడిచాడు. చలపతి వెంటనే లైవ్ లొకేషన్ ఆన్ చేసిన తన ఆండ్రాయిడ్ ఫోనుని పరమేశం బైకు బాక్స్‌లో పడేశాడు.

ఏమీ ఎరగనట్లు ఎదురుగా ఉన్న కాఫీ హోటల్‌లో స్థంభం చాటుగా కూర్చుని... కాఫీ తాగుతూ బయటకు చూస్తున్నాడు.

పరమేశం గుళ్ళో నుంచి బయటకు వచ్చి, చుట్టూ ఒకసారి చూసి, దగ్గరలో చలపాయ్ లేడని నిర్ధారించుకొని బండి స్టార్ట్ చేశాడు.

ఐదు నిమిషాల తర్వాత చలపతి తన రెండో ఫోన్ బయటకు తీసి... బావ ఎటు వెళ్ళాడో తెలుసుకుని, ఆ వైపుగా కదిలాడు.

పది నిమిషాల్లోనే అతడు గమ్యం చేరాడు.

ఒక పాత కాలం ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న పరమేశం బైకు చూసి... కాంపౌండ్ లోకి అడుగు పెట్టాడు.



### ఫన్ కార్నర్

**పెళ్ళికి వెళితే, గులాబి పువ్వు ఇచ్చి, పన్నీరు చల్లేవారు. ఇప్పుడు మాస్క్ ఇచ్చి, శానిటైజర్ చేతిలో పోస్తున్నారు**

లోపల నుంచి ఏవో మాటలు వినిపిస్తు న్నాయి. తలుపులు వేసి ఉండటంతో సరిగా వినబడటం లేదు. కిటికీ పక్కన చేరి చెవులు రిక్కించి మరీ విన్నాడు.

పరమేశం గొంతు దీనంగా వినబడుతోంది.

"నన్నేం చేయమంటావు చెప్పు? ఆ దెయ్యం నన్ను వదిలేలా లేదు. ఏం చేయాలో కూడా పాలుపోవటం లేదు!" అంటున్నాడు.

ఎవరిదో స్త్రీ గొంతు ఆవేశంగా పలికింది–

"నన్ను ప్రేమించినట్లు నటించి, నీ అవ సరం తీర్చుకుని, నేను నెల తప్పానని తెలియ గానే ఇప్పుడు తప్పించుకోవాలని చూస్తావా?"


పరమేశం బతిమాలుతూ– "నా మాటలు నమ్ము. నీకు ఏ లోటూ రాకుండా చూసుకుం టాను. నువ్వు ఎప్పటికీ నా దానివే!" అన్నాడు.

మళ్ళీ స్త్రీ కంఠం– "ఇంత వరకు నమ్మింది చాలు. పెళ్ళి చేసుకుంటానని చెప్పి చివరికి నన్ను సెకండ్ సెటప్ చేశావు. నిన్ను ఊరికే వదలను. నీ మీద కేసు పెట్టి నిన్ను బజారు కీడుస్తాను..." ఆవేశంగా అంది.

చలపతికి విషయం పూర్తిగా అర్థమయింది.

పిల్లిలా రోడ్డు మీదకు వచ్చి పంకజానికి ఫోన్ చేసి– "అక్కా! బావ అడ్డంగా దొరికాడు. నీ కాపురం కొల్లేరు అయింది. నువ్వు పోలీ సుల్ని వెంటబెట్టుకొని తక్షణమే ఇక్కడికి వచ్చే సెయ్!" అని అడ్రస్ చెప్పాడు.

అతడు సంతోషం పట్టలేక పోతున్నాడు... చాలా కాలానికి మంచి మేత దొరికినందుకు.




ఆఘమేఘాల మీద పంకజం అక్కడికి పోలీ సులతో సహా వచ్చేసింది. ఈలోగా లోపలున్న వారు తప్పించు కోకుండా బయట గడియ పెట్టాడు చలపతి.

ఒక కానిస్టేబుల్ తలుపు తట్టాడు. తలుపు తెరుచుకోగానే లోపలికి అడుగు పెట్టిన పంక జాన్ని, చలపతిని, పోలీసుల్ని చూసి పరమేశం గతుక్కుమన్నాడు.

అక్కడున్న వాళ్ళకి ఏం జరుగుతుందో అర్థం కాక అయోమయంగా చూస్తున్నారు.

కానిస్టేబుల్స్ లాఠీలు ఝుళిపిస్తూ– "ఏం జరుగుతుంది ఇక్కడ? అందరూ స్టేషనుకు నడవండి. ఊఁ! పదండి!" అన్నాడు

పరమేశం భార్య వంకా, బావమరిది వంకా మిర్రి మిర్రి చూశాడు. మిగతా నటీనటులకు పై ప్రాణాలు పైనే పోయాయి.

ముందుగా తేరుకున్న గంగాధరం–

"అయ్యా! హెడ్డుగారూ... ఇది నాటక సమాజం. వచ్చే వారం జరగబోయే నాటకోత్స వాలకు రిహార్సల్స్ చేస్తున్నాం. ఆ ఉత్సవాలకు మీ ఎస్పీ గారే ముఖ్య అతిథి. ఇదిగో కర పత్రం" అని ఆ కాగితం చేతిలో పెట్టాడు.

ఇంత రాద్ధాంతానికి కారణం తానే అని భావించిన పరమేశం కానిస్టేబుళ్లని పక్కకి తీసికెళ్ళి వాళ్ళకి నచ్చిన రీతిలో క్షమాపణలు చెప్పాడు... పర్సును తిరిగి జేబులో పెట్టు కుంటూ.

పంకజం భర్త చేతులు పట్టుకోగానే అతడు


"ఇవి చేతులే! కాళ్ళు కావు!" అన్నాడు చిలిపిగా. ఆమె కళ్ళు తుడుచుకుంటూ–

"చాల్లేండి! అసలు మీకీ నాటకాల పిచ్చి ఎప్పుడు పట్టుకుంది? నాకు టెన్షన్ పెంచటా నికి కాకపోతే!?..." అంది.

పరమేశం తల దించుకుని "రిటైరయ్యాక టైమ్ పాస్ కావట్లేదని గంగాతో అంటే, వాడే ఇది నాకు అంటించాడు!" అన్నాడు.


పంకజం భర్త చెయ్యి పట్టుకుని లాగి–

"ఆడిన నాటకాలు చాలు కానీ ఇక ఇంటికి పదండి. పనిమనిషి మానేసింది. ఇక నుంచి మన పనులు మనమే చేసుకోవాలి. మీరూ టైమ్ పాస్ కావాలంటున్నారుగా!" అంటూ బయటకు నడిచింది.



# కొంటె బొమ్మల బ్రహ్మలు

## 166 తెలుగు కార్టూనిస్టుల సెల్ఫీలు




**ఒ**కప్పుడు పత్రికలకు కార్టూన్లే ప్రత్యేక ఆకర్షణ. దిన పత్రికల నుండి మాసపత్రికల వరకూ దాదాపుగా అన్ని పత్రికలు కార్టూన్లు ప్రచురించేవి. అందుకే తెలుగునాట వందలాది మంది కార్టూనిస్టులు పుట్టుకొచ్చారు.

నాటి నుండి నేటి వరకూ తెలుగులోవున్న కార్టూనిస్టులందరినీ గుదిగుచ్చి 'కొంటె బొమ్మల బ్రహ్మలు' పేరుతో ఒక సమగ్ర పరిచయ గ్రంథం ప్రచురించారు 64కళల.కాం ఎడిటర్ కళాసాగర్.

కళలన్నా, కళాకారులన్నా ఎంతో అభిమానించే కళాసాగర్ గతంలో ఆంధ్రకళాదర్శిని, తెలుగు కార్టూనిస్టులు-కార్టూన్లులాంటి పుస్తకాలనేకం ప్రచురించారు.

94 ఏళ్ళ కార్టూన్ చరిత్రకు పుస్తకరూపం కల్పించి మనచేతిలో పెట్టారు కళాసాగర్. దీని వెనుక ఎన్నో ఏళ్ళ శ్రమ, తపనావుంది.

తొలి తెలుగు కార్టూనిస్ట్ తలిశెట్టి రామారావు నుండి నేటి యువ కార్టూనిస్ట్‌ల వరకూ 166 మంది తెలుగు కార్టూనిస్టుల పరిచయాలు, కార్టూన్లతో పాటు కార్టూనిస్టులు చిరకాలం దాచుకొనే కేరికేచర్‌తో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు ఈ పుస్తకాన్ని.

యండమూరిగారు తన ముందుమాటలో "కార్టూనిస్టులకు జీవితానికి సరిపడా సంతృప్తిని 'కొంటె బొమ్మల బ్రహ్మలు' పుస్తకరూపంలో ఇచ్చారు." అన్న మాట అక్షర సత్యం.

జయదేవ్‌గారు తన ముందుమాటలో "తెలుగు కార్టూన్ బావుటాని విదేశాల్లో ఎగురవేసిన ప్రతిభాశాలులు మన కార్టూనిస్టులని, అందుకే వీరు కార్టూన్ కళాతారలు. ఈ పుస్తకం నేటి కార్టూనిస్టులకి ఒక డైరీ, భావితరం కార్టూనిస్టులకి ఒక డైరెక్టరీ! అన్నారు."

ఇక ఈ పుస్తకంలో ద్వారా సుపరిచుతులైన కార్టూనిస్టులే కాకుండా వడ్డాది పాపయ్య, బుజ్జాయి, పాప, సత్యం, గోపి, తన్నీరు, యం.ఐ.కిషన్, బొమ్మన్, కుమిలి, అల్లాడి, పులిచెర్ల, జెన్నా లాంటి అజ్ఞాత కార్టూనిస్ట్ లెందరో తెరముందుకొచ్చారు.

ఈ పుస్తకం ముఖచిత్రం కూడా కార్టూనిస్టుల కేరికేచర్లన్నిటినీ ఒక చోటచేర్చి పుస్తకంపై అంచనాలను పెంచేవిధంగా రూపొందించారు.



**నవంబర్20న ఈ పుస్తకాన్ని ఆవిష్కరించిన శ్రీ కె.రామచంద్ర మూర్తి గారు.**

చక్కటి కేరికేచర్లు గీసిన వర్చస్వీ, అంతోటి ప్రభాకర్, రాజశేఖర్, మెట్టురాజుగార్లు అభినందనీయులు. 166 మంది కార్టూనిస్టుల పరిచయాలతో, సుమారు 300లకు పైగా కార్టూన్లతో రూపొందించిన ఈ పుస్తకం బాగుంది.

కార్టూన్ ప్రియులు, కార్టూనిస్టులు తప్పక చదవాల్సిన, దాచుకోవాల్సిన పుస్తకం 'కొంటె బొమ్మల బ్రహ్మలు'. ఇంత మంచి పుస్తకాన్ని మనకందించిన సంపాదకులు కళాసాగర్‌గారు అభినందనీయులు. **-వెంటపల్లి యస్.ఎన్.**

'కొంటె బొమ్మల బ్రహ్మలు', **పేజీలు:**448, **వెల:** రూ. 350-(పోస్టేజితో కలిపి). **ప్రతులకు:** కళాసాగర్, విజయవాడ, మొబైల్: 9885289995

**న**వంబర్,08, 2021 న హైదరాబాద్‌లో ఆర్.సి.కృష్ణ స్వామి రాజు రచించిన 'పకోడి పొట్లం' ద్వితీయ ముద్రణ పుస్తక ఆవిష్కరణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి చేతుల మీదుగా జరిగింది.

జి.వి.ఆర్.కల్చరల్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీగుదిబండి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రచయిత శ్రీఆర్.సి.కృష్ణ స్వామి రాజు, సాహితీ ప్రియులు శ్రీచిల్లా రాజశేఖర రెడ్డి, శ్రీమతి ఎం.అరుణ కుమారి, శ్రీ ఓదెల జ్ఞానేశ్వర్ మరియు ఇతర కళాకారులు పాల్గొన్నారు.






**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి ఈమెయిల్ పంపిస్తాడు. అమ్మాయిని వెతికే పనిలో ఉంటాడు చందు. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం అయిపోయాక సౌమ్యను కిడ్నాప్ చేసి, ఒక గదిలో బంధిస్తాడు ఓలే!.... సౌమ్య ఓలేని నానా విధాలుగా ఇబ్బంది పెడుతుంటుంది. రాఘవరావు ఇంట్లోకి వెళ్ళిన సుబ్బు నానా ఇబ్బందులు పడుతుంటాడు.

**ప్రస్తుతం...**

**"ఇక్కడ కాదు... ఇండియాలో చదివాను. సర్కారు వారి వీధి బడి." అంది.**

**"ఏం బడో కానీ...సైగల భాషను కూడా అర్థం చేసుకున్నావంటే, నీకు చదువు చెప్పిన పంతుళ్లు సామాన్యులు కారు!" అన్నాడు వెటకారంగా.**

**"మీకు స్పానిష్ రాదు కదా? మరి వాడు స్పానిష్‌లో ఎవరితో మాట్లాడాడు?**

**"ఫోన్‌లో మాట్లాడాడు!" అంది.**

**"అదే ఎవరితో?"**

**"అరే... అర్థం కాలేదని చెప్పాను కదా!" అంది విసుగ్గా.**

**"అదికాదు... వాడు మాట్లాడేదేంటో అర్థం కాకపోయినా, హలో అన్నప్పుడో.. మధ్యలోనో ఎవరి పేరైనా పిలిచాడా?"**

**"తెలీదు! వాడు..గోయ్-సోష్-బుస్కీ-క్యాక్యా మియ్యం..టుయ్య టుయ్యావ్ క్య రే గిస్కీ బుసీ జిల్ జిల్... అని ఏంటేంటో వాగాడు. అందులో పేరు ఏదో... పదం ఏదో నాకు ఎలా తెలిసి చస్తుంది!" అంది.**

"మీరు జోక్ చేస్తున్నారు. ఆ మాత్రం అర్థం కాదా?" అన్నాడు పోలీస్.

"ఓహోఔ ఐతే చెప్పు? ఇప్పుడు నేను నా భాషలో మాట్లాడతాను. ఇందులో ఎవరి పేరైనా ఉందేమో చెప్పు! అని తెలుగులో మాట్లాడింది!

"హలో...నేనేరా! అడ్డగాడిద! ఎన్నిసార్లు ఫోన్ చేసినా తియ్యవేంట్రా అక్కుపక్షి. నేనేమైనా గాడిదలు కాస్తున్నానా? ఎన్ని సార్లు కాల్ చెయ్యాలిరా నీకు... అది సరే మామిడికాయ తొక్కు వేసుకొని రెండు ముద్దలు అన్నం తిన్నానో లేదో, ముక్కులోంచి నోట్లోంచి నీళ్ళు కారాయి. అంత కారంగా ఉంది మీ ఇంటి పచ్చడి. కొంచం నెయ్యి వేస్కొని తినండి... ఇంకా ముక్కుకు కారం బాగా పట్టుకోవాలి. సమజైందా??!!"

పోలీసు తికమకగా ఆమె వంక చూసాడు.

"ఆఁ! ఇప్పుడు చెప్పు! నేను నా భాషలో...


మాట్లాడాను. అందులో పేరు ఏదో చెప్పు?" అంది.

పోలీస్ కాస్త ఆలోచించి– "ఆ... అడ్డగాడిద అనేది పేరు!" అన్నాడు.

ఇదంతా వింటున్న సౌమ్య పగలబడి నవ్వింది.

"ఏ... కాదు! అక్కుపక్షి...పేరు అయ్యుంటుంది! " అని ఇంకో పోలీస్ అన్నాడు.

"కాదు కాదు...నా గెస్ ప్రకారం..పచ్చడి అనే పదం పేరు అయ్యుంటుంది." అన్నాడు.




"అసలు నేను ఎవరి పేరూ చెప్పలేదు.." అంది రచన.

పోలీసులు మొహామొహాలు చూసుకున్నారు.

ఒక్క క్షణం నిశ్శబ్దం తర్వాత అన్నాడు– "మీరు స్టాక్ హోం సిండ్రోంను ప్రదర్శి స్తున్నారు."

"అంటే?..."అంది రచన.

"కిడ్నాప్ చేసిన వారి పట్ల మంచి అభి ప్రాయం కలిగి...వారిని రక్షించాలనుకునే నైజం. కిడ్నాపర్స్‌తో ఉండడం వల్ల వాళ్ల పై క్లోజ్‌నెస్ పెరిగిపోయి...వాళ్ల పై జాలి కలిగి... వాళ్ళేదో విధిలేక ఆ పని చేయాల్సి వచ్చిందనే భావన వల్ల, మీరు నిజం చెప్పలేకపోతున్నారే... దాన్నే స్టాక్ హోం సిండ్రోం అంటారు..." అన్నాడు పోలీస్.

రచన ఖంగుతిని... తమాయించుకొని– "అబ్బే అదేం లేదే!" అంది.

"సరే! మీకు ఎప్పుడు చెప్పాలనిపిస్తే అప్పుడే చెప్పండి!" అని తన విజిటింగ్ కార్డ్ ఇచ్చాడు.

"ఇక చెప్పేదేం లేదు!" అంటూ, ఆ కార్డ్ అందుకొంది.

"మీరిచ్చిన అబద్ధపు ఆధారాలు పట్టుకోని,

## ఫన్ కార్నర్

**ఆధునిక డైజెషన్ ప్రాబ్లం:**

గొప్పోళ్ళు మనకు తెలియాలి
అనుకుంటాం...
మనకు తెలిసినోళ్ళు గొప్పోళ్ళూ
అయిపోతే మాత్రం
జీర్ణించుకోలేం!




తోకలేని కోతుల టాటూలు వేయించుకున్న వాళ్లను వెతుకుతూ వెధవలము అవలేం కదా! అందుకే స్థిమితపడ్డాక వివరాలు చెప్పండి!" అన్నాడు పోలీస్.

ఆమె వెళ్లిపోయిన తర్వాత, సౌమ్యను ప్రశ్నించారు.

వేయించుకున్న నల్లటి తెల్లవాడు, జుట్టులేని జులపాల వాడు కిడ్నప్ చేసాడా?" అన్నాడు పోలీస్ చిరాకును ప్రదర్శిస్తూ.

సౌమ్య తనను తాను పరిచయం చేసు కుంటూ... "ఐ యాం సౌమ్య! బ్లాక్ టెలిస్కోప్ డిటెక్టివ్ ఏజెన్సీ డైరెక్టర్!" అంది.

పోలీస్ ఆమె వంక ఆసక్తికరంగా చూసాడు.

"నన్ను కిడ్నాప్ చేసిన వాడి వివరాలు నేను చెప్పను!" అంది స్థిరంగా.

పోలీసుకు ఏం మాట్లాడాలో అర్థం కాలేదు.

"మరి నాపై అధికారులకు, మీడియా స్పోక్స్ పర్సన్‌కు ఏం చెప్పమంటారు?"అన్నాడు.

"మీ ఇష్టం! గారపట్టిన పారపళ్ల వాడు ఎత్తుకుపోయాడని చెప్పండి!" అంది.

"మరి ఎందుకు వదిలేశాడు అని అడిగితే?"

"కేసు పరిశోధిస్తున్నాం అని చెప్పండి."

పోలీస్ టోపీ తీసి, జుట్టు పీక్కున్నాడు.


✦ ✦ ✦

రామం రచనను, రాఘవరావు ఇంటికి తీసుకొచ్చాడు.

వాళ్ల కోసం, ఎదురుచూస్తున్న ఇందు, చందు, రాఘవరావు, ఆయన భార్య గుమ్మం ముందే నిలబడి ఉన్నారు.

"ఇక్కడికి తీసుకొచ్చిం(ద్రేంది?"అంది రచన.

"రాత్రంతా ఇక్కడే ఉన్నాం... వాళ్ళు కూడా బాగా టెన్షన్ పడ్డారు... మోరల్ సపోర్ట్‌గా ఉన్నారు. అందుకే ముందు ఇక్కడికి తీసుకొ చ్చాను!" అన్నాడు రామం.




రామం,రచన కారు దిగారు.

వీళ్లు రాగానే, అందరూ చిరునవ్వుతో పలకరించారు.

"టెన్షన్ పడిం(ద్రు అన్నారు... అందరూ బాగానే ఫుల్ మెక్కినట్లు కనిపిస్తున్నరే...ఒక్క మీరు తప్ప!" అంది రచన, రామానికి మాత్రమే వినిపించేలా.

"ష్...!" అన్నాడు రామం.

"అయ్యో! అయ్యో...కిడ్నాప్ ఏంటమ్మ... అదీ మా ప్రోగ్రాంకు వచ్చి... అక్కడి నుండి కిడ్నాప్ అయినవ్ అంటే మాకు ఎంత చెడ్డ పేరు. ఎంత మంది తెలుగువాళ్లు మా ఆయ నకు ఫోన్ చేసి... బండబూతులు తిట్టారో తెలుసా?" అంది రాఘవరావు భార్య.

"సరేలేవే! ముందు అమ్మాయిని లోనికి తీసుకుపోయి ఇంత అన్నం పెట్టు...పో!" అని కసిరాడు భార్యను.

అసలే తాను ప్రెసిడెంట్‌గా ఉన్న అసోసియే షన్, దానికి సంబంధించిన ప్రోగ్రాం నుండి వెళుతున్న ఇద్దరు అమ్మాయిల కిడ్నాప్ అనే సరికి, నిజంగానే తనకు కాస్త చెడ్డ పేరు వచ్చింది. అదీ, తాను ఏ తప్పూ చేయక పోయినా సరే... దాన్ని మర్చిపోవడానికి ట్రై చేస్తుంటే, పదే పదే భార్య గుర్తుచేసి చంపు తోంది.

రచనకు బాత్‌రూం చూపించారు.

రచన ఫ్రెష్ అయ్యి వచ్చి–"ఇక మా ఇంటికి పోతాం!" అంది.

"అదేంటక్కా! ఇక్కడ తిని వెళ్ళండి!" అంది ఇందు.

"వద్దు! ఇప్పటికే మా ఆయన, ఈ చందు



డియర్ మిహాల్ నందన్
**జన్మదిన శుభాకాంక్షలు**
-అమ్మనాన్న

Life Member Scheme

మిమ్ములను మస్తు పరేషన్ చేసి ఉంటరు. మా ఇంటికి పోతాం!"అంది రచన.

"లేదమ్మ! భోజనం సిద్ధంగా ఉంది. తిని వెళ్ళు!" అంది రాఘవరావు భార్య.

ఇక తప్పదన్నట్లు... సరేనని తలూపింది రచన.

తింటున్నది రచనే ఐనా, కిడ్నాపర్ గురించి ప్రశ్నల వర్షం కురిపించడానికి రామం, చందు, రాఘవరావు, ఇందు కూడా డైనింగ్ టేబుల్ దగ్గరే కూర్చున్నారు. రాఘవరావు భార్య, పక్కనే నిలబడి వడ్డిస్తోంది.

"ఇంతకూ ఆ కిడ్నాపర్ పేరు ఏమైనా చెప్పాడా?" అడిగాడు రామం.

"విలియమ్స్!" అబద్ధం చెప్పింది రచన.

విలియమ్సా!... ఎవడబ్బా వాడు? నేను విడాకులు ఇప్పించిన వాళ్లలో ఆ పేరుగల వాడెవరబ్బా?" అని రామం ఆలోచించసాగాడు.

"వాడు నిన్నేమైనా బెదిరించాడా?" అడిగాడు చందు.

"వాడి బొంద! నన్నేం బెదిరిస్తాడు... నా జోలికి వస్తే, దేత్తడి పోచమ్మ గుడి అవుతది... ఏం బెదిరించలేదు!" అంది రచన.

'నా తల్లే... మీ ఆయన నీతో ఎలా కాపురం చేస్తున్నడో...' అనుకున్నాడు రాఘవరావు.

'అమ్మాయిలు ఇలాగే ఉండాలి... ధైర్యంగా!' అనుకుంది రాఘవరావు భార్య.

"వాడు ఎలా ఉన్నాడు?" అడిగింది ఇందు.

పోలీసుకు తాను ఏం చెప్పిందో... అలాగే చెప్పింది రచన.

అందరూ మొహామొహాలు చూసుకున్నారు.

"అసలు నిన్ను నిజంగానే కిడ్నాప్ చేసారా లేకపోతే నువ్వే నీ భర్తను ఆటపట్టించాలని ఇదంతా ఏమైనా ప్లాన్ చేసావా?" అడిగాడు చందు.


రచన, చందు వంక చురచురా చూసింది.

"ఆఁ... ఏం లేదు... నీ వాలకం చూస్తుంటే కిడ్నాప్ అయ్యి, తిరిగొచ్చినట్లు లేదు... తిరునాలకు వెళ్లి వచ్చినట్లు ఉంది!" అన్నాడు చందు.

"సరేలే, ఈసారి ఆ కిడ్నాపర్‌గాడు నీకు బాగా కావల్సిన వాళ్లను ఎత్తుకపోతే అప్పుడు తెలుస్తుంది." అంది రచన, భోజనం చేస్తూనే.

అటుగా గాలిలో ఎగురుతున్న తథాస్తు దేవతలు... "తథాస్తు" అని చక్కాపోయారన్న విషయం ఆ హాల్‌లో ఎవరికీ తెలియదు.

**(సశేషం)**




## ఫన్ కార్నర్


వంట ఎలా ఉందని
భార్య అడిగితే....
బాగుంది అనేవాడు జ్ఞాని,
బానే ఉంది అనేవాడు అజ్ఞాని,
కూరగాయలు బాగాలేవు..
తెచ్చింది నేనేగా అనేవాడు
మహా జ్ఞాని.


# నెల నెలా నవ్వుల వెన్నెల




**ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు** కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు **ప్రతి నెలా ఒక అంశం** మీద హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.

## ఈ నెల అంశం- చలిగాలి























మా ఆయన ఎంత
చలి ఉన్నా స్నానానికి వేడి
నీళ్ళు మాత్రం ముట్టరు వదినా!
M.A.రవూఫ్





చలికి తట్టుకోలేరు!
తపస్సు వద్దంటే విన్నారు కాదు!!
హిమాలయాలు
శరత్‌బాబు


డబ్బూ, నగా నట్రా
బ్యాంక్‌లో దాచుకుంటారా.
దానికి శిక్ష ఇదే!!


నిరసనల సెగ
అన్నయ్యగారికంటే...
కాబట్టే సరిపోతోంది...
మేం... ఈ చలికి తట్టు
కోలేకపోతున్నాం పిన్నీ!


నా ఖర్మ కాకపోతే నేను దూరిన ఇంట్లో రూమ్
హీటర్ ఉన్నట్టుంది, వెచ్చగా ఉంది కదాని కాసేపు
కూర్చున్నా.. అంతే నిద్రపట్టేసింది....!!!
సుందరం





# నాకు లాటరీ వచ్చింది!

డా॥బెల్లంకొండనాగేశ్వరరావు, 9884429899

**వెలగపండులో పెరుగు కలిపిన పచ్చడితో మూడవ పెసరట్టు తింటున్న నాకు మా ఆవిడ వంటగదిలోనుండి ఏదో చెపుతుంది.**

**"కొత్త చెప్పేగా కరుస్తుంది... పాత పెళ్ళమేగా అరుస్తుంది!' అన్నాను గట్టిగా.**

**ఈ సామెతలకు ఏమి కొదువలేదు! సంక్రాంతి పండుగ చీరకోసం సాయంత్రం నన్ను షాపింగ్ చేయడానికి తీసుకు వెళుతున్నారు!" అని ఆర్డరు చేసి, కాఫీ కప్పు చేతికి అందించి... తను వంటగదిలోనికి వెళ్ళిపోయింది నా అర్ధాంగి.**

సాయంత్రం షాపింగ్‌కు మా ఆవిడను తీసుకువెళ్ళాను... మూడువేల తొమ్మిదివందల యాభైరూపాయల చీర కొనుగోలు చేసింది.

"సార్!... మేము మా కష్టమర్స్‌ను సంతోష పరచడానికి ఈ సంక్రాంతికి లాటరీ ప్రవేశ పెట్టాము. టిక్కెట్టు ఒకటి యాభైరూపాయలు!" అని... నేను ఇచ్చిన నాలుగువేలు గల్లాలో వేసుకుని... లాటరీ టిక్కెట్టు మా ఆవిడ చేతిలో పెడుతూ– "అమ్మా! ఫోన్ నెంబర్ చెప్పండి ఈ టిక్కెట్టుకు రెండులక్ష లాటరీ వస్తే తెలియ జేస్తాం!" అన్నాడు బట్టల దుకాణం వ్యక్తి.

అతని మాటలకు ఫ్లాష్‌లైట్‌లా మా ఆవిడ ముఖం వెలిగిపోయింది... అప్పుడే తన చేతికి లక్ష రూపాయాలు వచ్చినట్లు... అతనికి తన ఫోన్ నెంబర్ చెప్పింది మా ఆవిడ.

✦ ✦ ✦

"ఏమండోయ్! ఈ లాటరీలో లక్ష వస్తే అవి నావే! ఎందుకంటే నా చీర కొనుగోలు సంద ర్భంగా ఇది వచ్చింది కనుక ఆ డబ్బునాదే!" అన్నది మా ఆవిడ.

ఆమె తెలితేటలకు, నా అమాయకత్వానికి జీవంలేని నవ్వు ఒకటి నవ్వి... పక్కపై వాలి పోయాను.

రెండు రోజుల తరువాత బ్యాంక్‌లో నేను పని వత్తిడిలో ఉన్నప్పుడు, ఫోన్ చేసిన మా ఆవిడ వెంటనే ఇంటికి వస్తే శుభవార్త చెప్తాను అన్నది.

సాయంత్రం ఇంటికి వెళ్ళగానే స్వీటు నోటికి అందించి– "మనకు రెండులక్ష రూపాయల లాటరీ వచ్చిందట! బట్టలషాపు వాళ్ళు ఫోన్ చేసారు. ఐదురోజుల తరువాత వచ్చి క్యాష్ తీసుకు వెళ్ళమన్నారు... ఇంతకీ... ఆ లాటరీ టిక్కెట్టు ఎక్కడ?" అన్నది.

ఎంతవెదికినా కనిపించలేదు.

తరువతి రోజు సెలవుపెట్టి మరీ ఇల్లంతా వెదికాము..

రాత్రికి పరుపు అడుగున కనిపించింది.

✦ ✦ ✦

"నిన్న సెలవు ఎందుకు పెట్టావు?" అన్నాడు మా మేనేజరు.

జరిగిన విషయం చెప్పాను.

"అంటే ఈ రోజు మా అందరికి పార్టీ ఇవ్వ వలసిందే!" అని మా స్టాఫ్ పట్టుపట్టారు.

సాయంత్రం అందరం ఖరీదైన బార్ కమ్ రెస్టారెంట్‌కు వెళ్ళాము. మా స్టాఫ్ ఆడవాళ్ళు ముందుగా వాళ్ళకు కావలసిన పదార్ధాలు మూడువేల రూపాయల బిల్లుకు సరిపడా ఆన్ లైన్లో ఆర్డ్ చేసుకున్నారు. మగవాళ్ళు రౌండ్ మీద రౌండ్ వేస్తు, తిని ఇంటికి పార్శిల్ చేయించుకుని రాత్రి పదిగంటలకు పద్దెనిమిది వేల రూపాయల బిల్లు చేసి వదిలారు.


✦ ✦ ✦

కాఫీ కప్పు చేతికి అందిస్తూ నా శ్రీమతి– "ఏమండి! మనకి లాటరీ వచ్చిందని మా అమ్మవాళ్ళకు, అత్తయ్య వాళ్ళకు ఫోన్ చేసాను వాళ్ళు, మన బంధువులందరికీ ఈ విషయం తెలియజేసారట. మనల్నిచూడటానికి విజయ వాడ నుండి తాయారు బామ్మవాళ్లు హౌరాకి వస్తున్నారట! స్టేషన్‌కి వెళ్లి వాళ్ళను తీసుకు రండి బోగినెంబర్...ఆరు!" అన్నది.

"తాయారు బామ్మా!... ఆవిడ పేరు మన బంధువర్గంలో ఎప్పుడూ వినలేదే!" అన్నాను.

"ఆ మాత్రం గుర్తు లేదా? మా అక్క అత్త గారి ఆడబిడ్డ పెద్దకోడలి వియ్యంకురాలు... హైదరాబాద్‌లో ఉంటారు. విజయవాడ దుర్గ దేవి దర్శనానంతరం తన కుటుంబ సభ్యులతో వస్తున్నారట!... త్వరగా బయలుదేరండి!" అన్నది.

"ఎంత దగ్గర బంధువులో!" అనుకుంటూ సెంట్రల్‌స్టేషన్‌కు బయలుదేరాను.






మొత్తం పదహారు మంది మా బంధువులు వచ్చారు. రెండు సుమోలలో వాళ్ళను ఎక్కించి, వారి వెనుకే నేను నా టూవీలర్‌లో బయలు దేరాను.

ఇరవై నిమిషాల ప్రయాణం అనంతరం ఇల్లు చేరాము.

అపార్టమెంట్ పైభాగంలోని ఇంటి యజమాని– "ఎన్న సొంతకార్ వందిర్ కాంగ్లా? (ఏమిటి బంధువులు వచ్చారా?) అన్నాడు తమిళంలో. తలఊపాను. అతను అలా అడగటానికి కారణం లేకపోలేదు.

అద్దె ఇళ్లలో ఉన్నవారి ఇంటికి బంధువులు ఎవరైనా వస్తే ఒక రోజుకు ఒక వ్యక్తికి వంద రూపాయలు ఇంటి యజమానికి చెల్లించాలి. పిల్లలు అయినా సరే. అది తమిళనాడులోని ఇంటి యజమానుల ఆనవాయితి.

ఇంతమంది ఉన్నా రెండు బెడ్‌రూమ్‌లలో సర్దుకున్నారు.

"నాయనా! మా అమ్మాయి టూత్‌బ్రష్‌లు విజయవాడలో మర్చి పోయిందట... కొత్త బ్రష్‌లు తెచ్చిపెట్టు. అలాగే మావారు షుగర్ పేషంటు కనుక తీపిలేని పేస్టు కావాలి!" అన్నది.

"నాకు పెప్సోడెంట్!" అని ఒకరు.

**ఫన్ కార్నర్**

**కోవిడ్ వచ్చింది... వస్తుంది... రాదు... అని అంటున్నారే తప్ప... కోవిడ్ రాదు, వస్తాడు... అని ఎందుకు అనరు? స్త్రీలకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని నేను సహించను.**

నాకు అజంతా బ్రష్, క్లోజప్ పేస్టు, డౌ సోపు, అన్నది ఒక అమ్మాయి.

అక్కడ ఉంటే ఇంకేం చెపుతారో అని బయలు దేరాను.

కిరాణా అంగట్లో అన్ని రకాల పేస్టులు... బ్రష్‌లు... సోపులు తీసుకుని ఇల్లు చేరాను.

ఉదయం ఫలహారాలు ముగించాక...

"నాయనా! ఈ రోజు స్వర్ణదేవాలయం చూపించు!" అన్నది తాయారు బామ్మ.


ఏ.సి.వ్యానులో వెళ్ళి రావడానికి, భోజనం, సాయంత్రం అల్పహారం, వెరసి పదహారువేల చిల్లర అయింది... మరుసటి రోజు అదే వ్యానులో మహాబలిపురం మరో ఇరవై వేలకు పైగా అయింది.

మరుసటి రోజు మా బ్యాంక్ స్టాఫ్ అంతా కలసి నన్ను వద్దన్న వినకుండా ఓపెన్ టాప్ కారులో పూలమాలతో కూర్చోబెట్టి, బ్యాండ్ మేళాంతో, మంగళకరమైన సన్నాయి, డోలు వాద్యాలతో... బట్టలకొట్టువద్దకు బయలు దేరాను మాస్టాఫ్‌తో.

అక్కడికి వెళ్ళిన తరువాత మేళగాళ్ళకు, కారు వాడికి నా కార్డు తీసుకువెళ్ళి చెల్లించారు నా మిత్రులు. ఇరవై ఆరువేలు డ్రా అయినట్లు మెసేజ్ వచ్చింది.

బట్టలషాపు యజమాని సాదరంగా ఆహ్వా నించాడు.

విలాసంగా జేబులోని లాటరీ టిక్కెట్టు టేబుల్‌పై ఉంచాను. దాని నెంబర్ పరిశీలిం




చిన ఆ బట్టలషాపు యజమాని– "మీ టిక్కెట్టు నెంబర్ 9884429899 కదా !" అన్నాడు.

"అవును!" అన్నాను.

"మన్నించాలి చివరి నెంబర్లు 97–98 రెండు నెంబర్లకు లాటరీవచ్చింది. మీ నెంబర్ 99కి రాలేదు... ఎవరో మీకు తప్పుడు సమా చారం ఇచ్చారు. వచ్చేముందు ఫోన్ చేసి ఉంటే ఈ ఊరేగింపు ఖర్చన్న మిగిలేది!"అని లాటరీ టిక్కెట్టు నా చేతికి అందించాడు నవ్వూతు.

వీడు ఈ ఊరేగింపు ఖర్చే చూసాడు.

బార్‌లో బిల్లు, బంధువుల బాదుడు... ఎప్పుడో లక్ష దాటాయి... అనుకుంటూ వెను తిరిగి చూసాను మా స్టాఫ్ ఎవరూ లేరు.

మా ఆవిడకు ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పి, గంట తరువాత ఇల్లు చేరాను.

ఇల్లంతా ప్రశాంతంగా ఉంది.

"ఏరి బంధువులంతా?"అన్నాను.

"మీ ఫోన్ వచ్చిన వెంటనే నాచేత హైదరా బాద్ బస్‌కు టిక్కెట్లు బుక్ చేయించుకుని అందరూ అప్పుడే వెళ్ళిపోయారు. టిక్కెట్లకు వెళ్ళడానికి కార్లకు నలభై వేలకు పైగా నా కార్డులో వాడాను." అన్నది మా ఆవిడ.

తెల్లవారుతుండగనే... మా అమ్మా నాన్న, అత్తయ్య మామయ్యగారు వచ్చారు ఊరినుండి.

"అదేమిట్రా! లాటరీ వచ్చిందటగా! వాళ్ళు ఉండగా వస్తే మీకు మాకు ఇబ్బందని ఇప్పుడు వచ్చాం!" అన్నది మా అమ్మ.

అందరికి టీలు అందించిన మా ఆవిడ జరిగిన విషయం అంతా వివరించింది.

'అలాగా! మీ పెళ్ళయి రెండేళ్ళయినా మాకు ఇక్కడకు రావడం కుదరలేదు. ఎలాగూ వచ్చాం కదా నాలుగురోజులు ఉండి చెన్నయ్ నగరం, స్వర్ణదేవాలయం, మహాబలిపురం వంటివి చూసివెళతాం ' అన్నది మా అత్తగారు.


"నువ్వు సెలవు పెట్టవద్దులే! కోడలు పిల్లను తోడు తీసుకు వెళతాం!"అన్నది మా అమ్మ.


"ఎన్న ఇనికి యారో సొంతకార్ వందిరికి రాంగా" (ఏమిటి ఈ రోజు ఎవరో సొంత వాళ్ళు వచ్చినట్లు ఉన్నారు) అన్నాడు అటుగా వెళుతున్న మా ఇంటి యజమాని.


మౌనంగా తల ఊపాను... రాని లాటరీ తెచ్చిన ఖర్చును తలచుకుంటూ.




# కార్టూన్లు



కవి సన్మానం
నాక్కూడా ఓ శాలువా దానం చేయండి.. బైట చలితో ఛస్తున్నా..
ప్రసిద్ధ


ఏమాటకామాట చెప్పాలి. పుల్లట్లు భలే పెడ్తావే నువ్వు


నువ్ కొనే ముష్టి చీర కోసం వారమాగాలా? అసలు వారానికెన్ని రోజులో మీకే తెలియదుగాని.. నీకో దండం.. నీ వారానికో దండం..
వారం..వారం అంటూ ప్రభుత్వోద్యులకు గడువు.. సంవత్సరాల తరబడి సాగదీత
సత్య


మీరు కేంప్‌కి వెళ్లారని తెలిసి ఈ వారం రోజులూ ఇటు వైపు రాలేదు సారూ...
భగవాన్


చలివేంద్రం
అదిగో 18 వ అంతస్తులో చల్లటి మంచి నీళ్లు లభించును
సురేంద్ర


మోడుబారిన నీ జీవితాన్ని చిగురింప చేసుకో నాయనా!!
DANGER

# ఉగాది ప్రత్యేక సంచిక

# లేడీస్ స్పెషల్

**శుభకృత్తు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఆడవాళ్ళకు మాత్రమే మినీ కథల, కార్టూన్ల పోటీలు.**

తెలుగుపత్రిక చరిత్రలో మొట్ట మొదటిసారిగా మహిళలకై మాత్రమే నిర్వహిస్తున్న ఈ పోటీల్లో అత్యధికంగా పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేయాలని హాస్యానందం ఆశిస్తోంది.

## మినీ హాస్య కథల పోటీ

**10 కథలకు వెయ్యి రూపాయలు చొప్పున**

**10 బహుమతులు**

- ✦ మీ కథలు రాత ప్రతిలో రెండు పేజీలకు మించకూడదు.
- ✦ డి.టి.పి అయితే ఒక పేజీ మాత్రమే!
- ✦ హాస్య ప్రధాన కథలకు మొదటి ప్రాధాన్యం
- ✦ కొసమెరుపు రెండవ ప్రాధాన్యం!

## కార్టూన్ల పోటీ

**20 కార్టూన్లకు 500 రూపాయలు చొప్పున**

**20 బహుమతులు**

- ✦ నవ్వించే కార్టూన్‌కి మొదటి ప్రాధాన్యం.
- ✦ బావుండే బొమ్మలు రెండవ ప్రాధాన్యం!
- ✦ కార్టూన్లు 300DPI లో స్కాన్ చేసి పంపాలి.


కథలు, కార్టూన్లు, మాకు చేరవలసిన ఆఖరు తేదీ- ఫిబ్రవరి 28,2022.

కథలు, కార్టూన్లు ఈ మెయిల్‌కి పంపండి-

**hasyanandampoteelu@gmail.com**

Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P

# PRIYANKA PANDA
DESIGNER STUDIO



## MEN

*Sherawani, suits,*
*blazers, tuxedo, shirts,*
*trousers, kurtas,*
*digital printed t-shirts*


## WOMEN

*Lehangas, blouses,*
*aari / maggam work,*
*long frocks, wester wear,*
*sarees, shararas,*
*palazzo, culottes*

**Designing & Stitching**

Priyanka Panda Designer Studio, Plot No-173, OU Colony, Shaikpet, Manikonda Road,
Hyderabad-500 008
Call: +919959222411. email: labelpriyankapanda@gmail.com

Hasyanandam December 2021. RNI No. APTEL 08387/01/1/2003-TC



చవకబారు వస్తువులు విలువైనవి కావు...
విలువైన వస్తువులు చవకగా ఉండవు!!

Jaquar

**Sambamurty Enterprises**
12-10-04, Convent Street, Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548